# ప్రజాపక్షం జిల్లా అనుబంధం

కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 28 డిసెంబరు, 2025 | పేజీలు :08


## బిల్లులు విడుదల చేయాలి




**ప్రజాపక్షం/సారంగాపూర్:** 2023–24 సంవత్సరంలో మన ఊరు మన బడి కార్యక్రమాన్ని గత ప్రభుత్వం ప్రవేశపెట్టి ఒక కోటి 35లక్షల పనులు జెడ్పిహెచ్ఎస్ హైస్కూల్ మంజూరు అయింది. అట్టి పనులు 2023 అక్టోబర్ టెండర్ పరంగా వినియోగించుకుని పనులు ప్రారంభం చేయాలని అధికారులు ఒత్తిడి పెంచి పనులు చేయించారు. గత ప్రభుత్వంలో 2023 సంత్సరంలో మార్చి నెలలో 30 శాతం బిల్లులు విడుదల చేశారని, అప్పటినుండి ఇప్పటివరకు రెండు సంవత్సరాలు గడిచినా బిల్లులు ఇవ్వడం లేదని, వెంటనే బిల్లులు మంజూరు చేయాలని కాంట్రాక్టర్ కోల శ్రీనివాస్ శనివారం జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులుకు వినతి పత్రం అందజేశారు.

## విద్యార్థులకు సహాయం అందించడానికి

# ఎల్లవేళలా ముందు ఉంటా

### ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** విద్యార్థిని విద్యార్థులకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా తాను ఎల్లవేళలా ముందుంటానని పెద్దపెల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు అన్నారు.సుల్తానాబాద్ మండలంలోని భూపతిపూర్ కస్తూరి గాంధీ బాలికల విద్యాలయంలో 20 లక్షల రూపాయలతో నిర్మాణం చేపట్టిన అదనపు తరగతి గది, స్నానపు గదులకు శనివారం రోజున స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణా రావు ఈ సందర్భంగా విద్యాలయానికి వచ్చిన ఎమ్మెల్యే విజయరమణా రావు కు ప్రత్యేక అధికారి స్వప్న తో పాటు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. స్వాగత నృత్యంతో పాటు విద్యార్థినిలు చేసిన పిరమిడ్ను ఎమ్మెల్యే స్వయంగా వీక్షించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ పెద్దపల్లి నియోజకవర్గంలో కస్తూరిబా పాఠశాలలో విద్యార్థులు చేరేందుకు వారి తల్లిదండ్రులు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని మండలంలో ఉన్న కస్తూరిబా పాఠశాల నియోజకవర్గంలోని ప్రత్యేక స్థానం కలిగి ఉందని అన్నారు. ఈ పాఠశాలలో చదువుతున్న 360 మంది విద్యార్థులకు అన్ని రకాల వసతులను కల్పించేందుకు కృషి చేస్తానని విద్యార్థులు 10 వ 12వ తరగతిలో చక్కటి ఫలితాలను తీసుకువచ్చేందుకు ఉపాధ్యాయులు కృషి చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. రానున్న విద్యా సంవత్సరంలో మరో 40 మంది విద్యార్థుల శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలని అన్నారు. పాఠశాలలో మంచినీటి సౌకర్యం కు ఇబ్బందులు ఉన్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లగా త్వరలోనే మంచినీటి ఇబ్బందిని తొలగించేందుకు కృషి చేస్తానని అన్నారు. మరో 20 లక్షల రూపాయలతో అదనపు తరగతి గది ల నిర్మాణానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యార్థులు కొందరు పెడదారి పడుతున్నారని వారిని అదుపులోకి తీసుకువచ్చేందుకు పూర్తిస్థాయిలో డ్రగ్స్ను నిర్మూలించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక పోలీస్ విభాగాన్ని ఏర్పాటు చేసి వాటిపై శ్రద్ధ వహిస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణ వ్యాప్తంగా డ్రగ్స్ను నిర్మూలించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. పాఠశాలకు ఏ అవసరం వచ్చిన తనను సంప్రదించవచ్చని విద్యార్థుల విద్య కోసం ఎప్పుడు ముందుంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, భూపతిపూర్ సర్పంచ్. పోచంపల్లి చిన్నయ్య, శ్రీ రంగా రావు, తిరుమల్ రావు, నామని రాజిరెడ్డి, వీరగొని రమేష్ గౌడ్, చిలుక సతీష్, కల్లేపల్లి జానీ, స్పెషల్ ఆఫీసర్ స్వప్న, కవిత విజయేందర్ రెడ్డి, లతోపాటు ఉపాధ్యాయినీలు, విద్యార్థినిల తోపాటు పలువురు పాల్గొన్నారు.

## ధాన్యాల నిల్వ, ఫోర్టిఫైడ్ బియ్యంపై

# విద్యార్థులకు అవగాహన



**ప్రజాపక్షం/కరీంనగర్:** గంగాధర మండలంలోని ఓద్యారం పాఠశాలకు చెందిన 5 క్లబ్‌ల విద్యార్థులు సెంట్రల్ వేర్‌హౌసింగ్ కార్పొరేషన్ కరీంనగర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా మేనేజర్ శశి, టెక్నికల్ ఆఫీసర్లు అనిల్, సతీష్ కేంద్ర గోదాముల విధులు, ఆహార ధాన్యాల శాస్త్రీయ నిల్వ విధానాలు, రిజర్వుల నిర్వహణ, ఫ్యూమిగేషన్ పద్ధతులు, సాధారణఉడికించిన బియ్యం మధ్య తేడాలు, రైస్ మిల్లర్ల నుంచి సేకరణ విధానం, అలాగే తమిళనాడు సహా ఇతర రాష్ట్రాలకు సరఫరా చేసే విధానాలను వివరించారు. మధ్యాహ్నభోజనం, రేషన్ బియ్యంలో ప్రభుత్వం విటమిన్లు కలిపి అందిస్తున్న ఫోర్టిఫైడ్ రైస్ అంశంపై విద్యార్థులకు తొలిసారిగా అవగాహన కల్పించారు. ఈ పర్యటనతో విద్యార్థులు ఆహార భద్రత, సరఫరా వ్యవస్థపై అవగాహన పొందారని, ఈ విషయాలను సహ విద్యార్థులకు తెలియజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం పీఎం పోషణ్ అభియాన్‌లో భాగంగా నిర్వహించగా, ఈకో, స్పోర్ట్స్, కాన్షియస్‌నెస్, స్నేహిత, లాంగ్వేజ్ లాంతర్న్ క్లబ్‌ల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, గంగాధర మండల విద్యాశాఖ అధికారి ఏనుగు ప్రభాకర్ రావు మార్గదర్శకత్వం వహించారు.

# గ్రామ అభివృద్ధికి సహకారం అందిస్తా

**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం :** గ్రామ అభివృద్ధి కోసం సహకారాన్ని అందిస్తానని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగాజగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం డబ్బా గ్రామానికి చెందిన 8 వార్డ్ మెంబర్ జరుపుల కవితతో పాటు 200 మంది గ్రామస్తులు పుప్పాల గజేందర్ వనిత ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగారావు పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. రెండు లక్షల రూపాయల విలువగల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను గ్రామానికి చెందిన ఐదుగురు లబ్ధిదారులకు నర్సింగరావు అందజేశారు. అనంతరం నరసింహారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పనులను చూసి స్వచ్ఛందంగా కాంగ్రెస్ పార్టీలోకి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు పార్టీలో చేరడం శుభ పరిణామం అని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలని కార్యకర్తలకు నాయకులకు నర్సింగరావు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూడా శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగం రాజు, వైస్ చైర్మన్ ఎల్లాల వెంకటరెడ్డి, మండల అధ్యక్షుడు దూదిగాం గంగాధర్, దేవేందర్, మహేష్, రాజేశ్వర్, గంగాధర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# యస్‌జిఎఫ్ హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థులు



**ప్రజాపక్షం/కరీంనగర్:** ఈ నెల 28, 29వ తేదీలలో తెలంగాణ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నారాయణఖేడ్ జిల్లా లో జరగనున్న 69 వ తెలంగాణ రాష్ట్రస్థాయి అండర్14(బాల బాలిక) హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్ పోటీలకు స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన ఎ.హాస్య పటేల్, ఎ.మోక్షజ్ఞ 8వ తరగతి, పి.శౌర్యవన్ తేజ్ 7వ తరగతి విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు. అదే విధంగా ఇటీవల రాజన్న సిరిసిల్ల జిల్లా లో జరిగిన అండర్14 (బాల బాలిక) ఉమ్మడి జిల్లాస్థాయి ఎంపిక పోటీలలో విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక య్యారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ డా॥ ఇ.ప్రసాదరావు మరియు డైరెక్టర్స్ ప్రసూన, అనూకర్ రావు, రశ్మిత, రాకేశ్, వి.యు.యం.ప్రసాద్, కె.హన్మంతరావు, ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ, సమన్వయ కర్తలు నాగరాజు, రాము మరియు వ్యాయామ ఉపాధ్యాయుడు యస్. రాజు, అమరేందర్ లు పాల్గొన్నారు.

## తెలంగాణ పద్మశాలి రాష్ట్ర ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘన సన్మానం

**ప్రజాపక్షం/చిగురుమామిడి:** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామంలో ఇటీవల నిర్వహించిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పద్మశాలి సామాజిక వర్గం నుంచి ఉపసర్పంచ్‌గా బింగి రాజేంద్రప్రసాద్, నాలుగో వార్డు మెంబర్‌గా బింగి మాధవి గణేష్ విజయం సాధించిన సంధర్భంగా తెలంగాణ రాష్ట్ర చేనేత(పద్మశాలి) ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా తెలంగాణ రాష్ట్ర చేనేత ఐక్యవేదిక ఉపాధ్యక్షుడు గాజుల భగవాన్ నేత, జిల్లా సలహాదారు గుండ్లపల్లి కనకయ్య, మండల అధ్యక్షుడు గోలి వెంకటనారాయణ, మండల కార్యదర్శి కోమటి నారాయణ, మోర రవీందర్‌లు విజేతలను శాలువాలతో సన్మానించారు. ఈ సంధర్భంగా నేతలు మాట్లాడుతూ పద్మశాలి కులస్తులు రాజకీయ, సామాజిక, ఆర్థిక రంగాల్లో అంచెలంచెలుగా ఎదిగి మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతూ పద్మశాలి సమాజానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. గ్రామ అభివృద్ధి కోసం తమ శాయశక్తులా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బింగి లక్ష్మి నారాయణ, తౌటు గంగారంతో పాటు పలువురు పద్మశాలి కులస్తులు పాల్గొన్నారు.

## ఎన్‌ఎస్‌ఎస్ శీతాకాల ప్రత్యేక క్యాంపు ప్రారంభం

**ప్రజాపక్షం/చిగురుమామిడి:** మండలంలోని సుందరగిరి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ వారిచే ఏడు రోజుల పాటు శీతాకాల ప్రత్యేక శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతివ తెలిపారు. శనివారం జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ జంగా శిరీష రమణారెడ్డి మాట్లాడారు. విధ్యార్థులు సమాజ సేవలో భాగస్వాములై ఉండాలని, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా గ్రామ అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. పచ్చదనం పరిశుభ్రత, ఆరోగ్యంపై అవగాహన, మూఢనమ్మకాలు, సామాజిక దురాచాచాలకు వ్యతిరేకంగా పోరాడటం వంటి కార్యక్రమాల ద్వారా సమాజ శ్రేయస్సుకు తోడ్పడాలని హితవు పలికారు. గ్రామ అభివృద్ధిలో విధ్యార్థులు జాతీయ సేవా పథకం ద్వారా భాగస్వాములు కావాలని కోరారు. పావని, నిహారిక, ఇందిర నైనాదేవి, గ్రామ ఉపసర్పంచ్ రాజులు వివేకానందుని స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అనంతరం వాలంటీర్లతో గ్రామ అభివృద్ధికి సమాజ శ్రేయస్సుకు పాటుపడతామని డాక్టర్ బాలరాజు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో రాజ, వార్డు మెంబర్లు వంతడుపుల దిలీప్, మంతెన ప్రియాంక, అధ్యాపక బృందం, వాలంటీర్లు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ ఎదుట ఆశ వర్కర్ల ధర్నా




**ప్రజాపక్షం/కరీంనగర్:** ఆశ వర్కర్స్ 2022–23 లెప్రసి బిల్లులు, పల్స్ పోలియో ఎన్నికల రెమ్యూనరేషన్ వెంటనే ఇవ్వాలని తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటీయూ ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగాసిఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు ఎడ్ల రమేష్ మాట్లాడుతూ 2022,23 లెప్రసి బిల్లులు అప్పటి జిల్లా వైద్యాధికారి ఆశ వర్కర్స్ కి ఇవ్వకుండా ఎటు దారిమళ్లిచారో సమగ్ర విచారణ చేపట్టాలని అన్నారు. ఆశ వర్కర్స్ డబ్బులు ఇవ్వకుండా మోసం చేసిన అధికారిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. 2024 బిల్లులు పోరాటం ద్వారా సాధించుకున్నామని, అధికారులు ఆశ వర్కర్లతో పని చేయించటం తప్పా ఆదుకొనే పరిస్థితి లేదన్నారు. అందుకని కొత్త పనులు చేయడం బంద్ చేసి రాష్ట్ర ప్రభుత్వ హామీ రూ 18000 వచ్చేవరకు, ఫీఎఫ్, ఈఎస్ఐ ఇన్సూరెన్స్ తదితర హక్కుల కోసం తిరుగుబాటు చేయాలని కోరారు. గర్భవతి నమోదు చేయాలని ఆశ వర్కర్స్ లను ఇబ్బంది పెట్టకుండా హెల్త్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు కూడా క్షేత్ర స్థాయిలో పని చేసి ఏఎన్సీ, ఫీఎన్సీ టార్గెట్ పూర్తి చేయాలని కోరుతున్నామన్నారు. చలో హైదరాబాద్ కార్యక్రమం కోసం సిద్ధం కావాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కాల్వ సారిక, జిల్లా ప్రధాన కార్యదర్శి మారెళ్ళ శ్రీలత,జిల్లా ఉపాధ్యక్షులు పద్మ, లత, శ్యామల, సరిత, జిల్లా సహాయ కార్యదర్శి సుమ, శ్యామల, ప్రియాంక, రజిత తదితరులు పాల్గొన్నారు.

## రక్షిత మంచినీటి మోటర్,పైప్లైన్ కి మరమ్మతులు



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం పారుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శాలగుండ్లపల్లి లో కొన్ని సంవత్సరాలనుండి రక్షిత మంచినీరు రాక గ్రామస్తులు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో ఇటీవల నూతనంగా గెలిచిన గ్రామ సర్పంచ్ చొప్పరి సంపత్ శనివారం మరమ్మత్తులు చేపించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సంపత్ మాట్లాడుతూ పారుపల్లి మానేరు ఒడ్డున ఉన్న రక్షిత మంచినీరు సంబంధిత మోటార్, పైప్ లైన్ వర్షాకాలం మానేరు వాగు ఉప్పొంగడంతో మోటార్ పై ఇసుక మేటలు పెట్టి మోటర్, పైప్ లైన్లు మునిగిపోవడంతో అప్పటి నుండి శాల గుండ్లపల్లి గ్రామానికి మంచినీరు రాకుండా పోయింది. దీంతో గ్రామస్తులు పారుపల్లి గ్రామానికి వచ్చి దాహార్తిని తీర్చుకునేందుకు నీళ్లను తీసుకుపోవడం జరిగింది. రక్షిత మంచినీరు మరమ్మత్తులు చేయాలని ఆ గ్రామస్తులు ఎన్ని సార్లు చెప్పిన అధికారులు ఎవరూ పట్టించుకోలేదని అన్నారు. నూతన సర్పంచ్ చొప్పరి సంపత్ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం రక్షిత మంచినీరు అందించే పనిలో పడ్డారు.

## ప్రమాదం పొంచి ఉన్నా అధికారులకు కానరాదా?



**ప్రజాపక్షం/చిగురుమామిడి:** చిగురుమామిడి మండల కేంద్రంలో ప్రమాదం కళ్ల ముందే కనిపిస్తున్నా సంబంధిత అధికారుల నిర్లక్ష్యంతో ప్రజల ప్రాణాలు అగాధంలో పడుతున్నాయనే ఆందోళన నెలకొంది. హుస్నాబాద్ నుంచి కరీంనగర్ వెళ్లే ప్రధాన రహదారి, చిగురుమామిడి పరిధిలో నూతనంగా నిర్మాణంలో ఉన్న పెద్దమ్మ తల్లి దేవాలయం సమీపంలో ఒక వైపు భారీ కోతకు గురై అత్యంత ప్రమాదకరంగా మారింది. నిత్యం వందలాది వాహనాలతో రద్దీగా ఉండే ఈ ప్రధాన రహదారి సరిగ్గా మూలమలుపు వద్దే దెబ్బతినడంతో వాహనదారులకు ప్రాణ సంకటంగా మారింది. ఒక వైపు నుంచి వేగంగా వస్తున్న వాహనాలు, మరో వైపు ఎదురుగా వస్తున్న వాహనాలు ఒకేసారి ఎదురుపడితే ప్రమాదం తప్పదన్న పరిస్థితి నెలకొంది. అయినా సరే కనీసం ప్రమాద హెచ్చరిక బోర్డులు, రిఫ్లెక్టర్లు, సూచికలు ఏర్పాటు చేయకపోవడం పట్ల వాహనదారులు, స్థానికులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయాల్లో పరిస్థితి మరింత భయానకంగా మారుతుండడంతో ఎప్పుడెప్పుడు పెద్ద ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ప్రమాదం జరిగిన అనంతరం పరామర్శలు చేయడం తప్ప ముందస్తు చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలమవుతున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఈ రహదారి గుండా స్కూల్ వాహనాలు, ఆర్టీసీ బస్సులు, ద్విచక్రవాహనాలు, ట్రాక్టర్లు పెద్ద సంఖ్యలో ప్రయాణిస్తుంటాయి. అయినా సంబంధిత శాఖలు స్పందించకపోవడం నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే రహదారి మరమ్మత్తులు, భద్రతాచర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

## సర్పంచ్‌లను సన్మానించిన గౌడసత్రం చైర్మన్ వేణుగోపాల్



**ప్రజాపక్షం/గంగాధర:** గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామంలో సర్పంచ్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన దూలం కళ్యాణ్ కుమార్ గౌడ్‌ను స్థానికి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సీనియర్ జర్నలిస్ట్, గౌడ ప్రభంజనం సేవా చారిటబుల్ ట్రస్ట్, శ్రీరేణుక ఎల్లమ్మ తల్లి గౌడ్ నిత్యాన్నదానం సత్రం కొండగట్టు చైర్మన్ మంద వేణుగోపాల్ గౌడ్, ట్రస్ట్ సభ్యులు మాచెర్ల భాస్కర్ గౌడ్‌తో కలిసి శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. పూలమొక్కను, గౌడ సత్రం అభినందన జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం మండలంలోని చెర్లపల్లి(ఆర్) గ్రామంలో నూతనంగా మంచి మెజార్టీతో గెలిచిన అడ్వకేట్ ఎట్టెపు కనకయ్యను తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంధర్భంగా గౌడ సత్రం చైర్మన్ మంద వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ గెలిచిన నూతన సర్పంచ్‌లు ప్రజలలో మమేకమై ప్రజలకు సేవలందించాలని తెలిపారు. గౌడ కుల దైవం రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు.

## 28న జిల్లా స్థాయి గణిత ప్రతిభా పాటవ పోటీలు

**ప్రజాపక్షం/కరీంనగర్‌టౌన్:** ఇటీవల పదవ తరగతి విధ్యార్థులకు మండల స్థాయిలో నిర్వహించిన గణిత ప్రతిభాపాటవ పోటీలలో ప్రతి మండలం నుంచి తెలుగు, ఆంగ్ల మాధ్యమాల నుంచి ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలుగా నిలిచిన విధ్యార్థులకు ఈ నెల 28న కరీంనగర్‌లోని బ్లూబెల్స్ పాఠశాలలో జిల్లాస్థాయి గణిత ప్రతిభా పాటవ పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 11 నుంచి 12.30 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉర్దూ మాధ్యమం నుంచి నేరుగా ప్రతి పాఠశాల నుంచి ముగ్గురు విధ్యార్థుల చొప్పున జిల్లాస్థాయి పోటీకి హాజరుకావాలని, ఉదయం 10 గంటల నుంచి పాఠశాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ పోటీలలో జిల్లాస్థాయిలో మాధ్యమాల వారీగా వర్గీకరించిన పాఠశాలల విధంగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన విధ్యార్థులకు జనవరి 4న సిద్దిపేట జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి గణిత ప్రతిభా పాటవ పోటీకి పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ సంధర్భంగా గణిత ఉపాధ్యాయులకు సైతం గణితంపై ఆదివారం శిక్షణ కార్యక్రమం ఉంటుందని, ఉపాధ్యాయులంతా తప్పనిసరిగా బ్లూబెల్స్ పాఠశాల కరీంనగర్‌లో హాజరు కావాల్సిందిగా జిల్లా గణిత ఫోరం కార్యవర్గం కోరారు.

## డిసెంబర్ 31న ప్రత్యేక డ్రంకెన్ డ్రైవ్

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట:** నూతన సంవత్సర వేడుకలు ప్రశాంత వాతవరణంలో జరుపుకోవాలని ఎల్లారెడ్డిపేట సీఐ శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు.శనివారం ఆయన మాట్లాడారు.యువకులు మధ్యంతాగి వాహనాలు నడపవద్దన్నారు.విదేశిసంస్కృతికి అలవాటుపడి చెడు వ్యసనాలకు పాల్పడవద్దని హెచ్చరించారు.31న డీజెలు పెడితే కేసులు పెడతామన్నారు.ఆదే రోజు జిల్లా వ్యాప్తంగా నిషేదంలో ఉందన్నారు.మైనర్లు వాహనాలు నడపవద్దన్నారు.ఎవరైన ఉపేక్షిస్తే 100 కు డయల్ చేస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు.2026 సంవత్సరానికి నూతన సంవత్సరంలో అడుగీడుతున్న సందర్భంగా సర్కిల్‌లో ఉన్న గంబీరావుపేట,వీర్నపల్లి మండల ప్రజలకు శుభాకాంక్షలు మీడియా సమక్షంలో తెలిపారు.

## కొండూరికి ఆత్మీయ సన్మానం

**ప్రజాపక్షం/వీర్నపల్లి:** డీసీసీబీ చైర్మన్ గా కొండూరి రవిందర్ రావు 20 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కరీంనగర్ లోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో శనివారం ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న వీర్నపల్లి బిఆర్ఎస్ నాయకులు కొండూరిని పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సహకార బ్యాంకుల అభివృద్ధికి వారు చేసిన సేవలను గుర్తు చేసుకుని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రాజిరెడ్డి, మాజీ జెడ్పీ కో ఆప్షన్ ఎండీ చాంద్ పాషా, నాయకులు దేవరాజ్, లింబాద్రి, భాస్కర్, తిరుపతి పాల్గొన్నారు.

# రూ.4 కోట్లు కేటాయించాలని ఎమ్మెల్యేకు వినతి

ప్రజాపక్షం/రామగుండం : రామగుండం నగరపాలక సంస్థ 26వ డివిజన్ అభివృద్ధికై రూ.4 కోట్లు నిధులు కేటాయించాలని కోరుతూ రామగుండం ఎమ్మెల్యే మక్కన్‌సింగ్‌కు వినతిపత్రం అందజేసినట్లు డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ కన్నూరి సతీష్‌కుమార్ తెలిపారు. డివిజన్‌లో ఎక్కువగా స్లమ్ ఏరియాలు ఉన్నందున రోడ్లు, మురుగు కాలువల నిర్మాణాలు చేపట్టాలన్నారు. రైల్వేస్టేషన్‌కు ఇరువైపుల అక్బర్‌నగర్, పాత ఎమ్పీడీవో కార్యాలయం వరకు ప్రధాన కాలువల నిర్మాణాలు పూర్తి చేయాలన్నారు. షాపింగ్ కాంప్లెక్స్,



వాటర్ సంప్‌కు సంబంధించి మిగతా పనులు పూర్తి చేసి ప్రారంభించాలన్నారు. మొత్తం 84 విద్యుత్ స్తంభాలకు 25 స్తంభాలు ఏర్పాటు చేసి తీగెలు బిగించిన సరఫరా ఇవ్వలేదన్నారు. మిగతా స్తంభాలు ఏర్పాటు చేసి విద్యుత్ సరఫరా అందజేయాలన్నారు. రైల్వే పైవంతెనపై, రైల్వేస్టేషన్ వరకు ప్రధాన రహదారిపై వీధి దీపాలకు డెకరేషన్ లైట్స్ ఏర్పాటు చేయాలని, మంచినీటి శాశ్వత పరిష్కారానికై పెద్ద వాటర్ ట్యాంకు నిర్మించాలని ఎమ్మెల్యేను కోరినట్లు సతీష్‌కుమార్ తెలిపారు.

## పదవీ విరమణ మహోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే

ప్రజాపక్షం/సారంగాపూర్ : జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం రంగాపేట గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో శనివారం మండలోజు వేణుగోపాల్ పదవి విరమణ మహోత్సవ కార్యక్రమానికి జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ హాజరయ్యారు. మండలోజు వేణుగోపాల్ శోభ దంపతులను శాలువాతో సత్కరించి పదవీ విరమణ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగపేట వడ్డెర కాలనీ సర్పంచులు శేఖర్, మాధవి బాపిరాజు, ఉప సర్పంచులు నరేష్, మల్లేష్, ఎంపిడివో సలీం, నాయకులు తిరుపతి, వేణు, ఉపాధ్యాయ సంఘం నాయకులు నరేందర్ రావు, ఆనంద్ రావు, వొడ్నాల రాజశేఖర్, ప్రసాద్ రావు, అమర్‌నాథ్ రెడ్డి, దేవయ్య, జయసింహ రావు, మహిపాల్ రెడ్డి, సురేష్, వంశీ, జగన్, విద్యార్థులు నాయకులు పాల్గొన్నారు.

## బిల్లులు చెల్లించని యెడల పాఠశాలకు తాళాలు వేస్తాం

ప్రజాపక్షం/మల్లాపూర్ : మన ఊరు మనబడి ప్రణాళికలో భాగంగా పాఠశాలల్లో మరమ్మతులు నూతన భవనాల నిర్మాణాలు చేపట్టి మూడు సంవత్సరాలు గడిచినప్పటికీ తమ బిల్లులు రావడంలేదని కాంట్రాక్టర్ రంగు రామ గౌడ్ అన్నారు. కాగా శనివారం మండల కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయునికి వినతి పత్రం అందజేశారు.తమకు రావాల్సిన బిల్లులపై ఉన్నత స్థాయి అధికారులకు వివరించి జనవరి 10 వ తారీకు వచ్చేలా చూడాలని లేనియెడల జనవరి 20 తారీకు నా నిర్మించిన మరమ్మతులు చేపట్టిన గదులకు తాళాలు వేసి నిరసన చేపడుతామని,అప్పులు చేసి నిర్మాణాలు చేపడితే బిల్లు రాక చేసిన అప్పులు తీర్చలేక ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తనకు రావాల్సిన బిల్లులను తక్షణమే మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని ఇచ్చిన వినతి పత్రంలో కోరారు.

## అక్రమంగా ఇసుక రవాణా చేస్తే క్రిమినల్ కేసులు చేస్తాం

ప్రజాపక్షం/మల్లాపూర్ : గోదావరి పరివాహక ప్రాంతాలు వాగులు వంకల నుండి ఇసుక అక్రమ రవాణా చేస్తే పట్టుకొని భారీగా జరిమానా విధించి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని తాసిల్దార్ రమేష్ హెచ్చరించారు. మొగిలిపేట గోదావరి నదిలో దర్జాగా దారిని ఏర్పాటు చేసుకొని ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న విషయం తెలుసుకొని జెసిబి తో కందకం తోడిపించారు. గోదావరి నదిలోకి దారులు ఏర్పాటు చేసుకొని అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే 25 వేల రూపాయలు జరిమానా, ట్రాక్టర్ సీజ్ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని అక్రమ వ్యాపారులను హెచ్చరించారు. ఇస్కాక్రమ రవాణాపై ఫిర్యాదు చేస్తే వివరాలు గోప్యంగా ఉంచుతామని నేరుగా సమాచారం అందించాలని మండల ప్రజలకు సూచించారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో అన్ని రకాల సేవలు

ప్రజాపక్షం/పెద్దపల్లి: పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల సేవలు అందుబాటులో ఉన్నాయని, పెద్దపల్లి నియోజకవర్గ మరియు పట్టణ ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శనివారం రోజున పెద్దపల్లి మండలం రాగినేడు గ్రామానికి చెందిన 51 సంవత్సరాల వ్యక్తి గత కొంతకాలంగా తీవ్రమైన భుజం నొప్పితో బాధపడ దంతో ఎమ్మెల్యే పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రిలోనే వైద్యం అందించాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ శ్రీధర్ కు సూచించగా ఆసుపత్రి సూపరింటెండెంట్ క్లిష్టతరమైన సర్జరీని ఆర్థోస్కోపిక్ సర్జన్ ద్వారా అధునాతన పద్ధతిలో సర్జరీ విజయవంతంగా చేశారు. ఈ సర్జరీ చేపించడానికి ప్రైవేటు ఆసుపత్రిలో దాదాపు రెండు లక్షల వరకు ఖర్చు అవుతుందనీ, సర్జరీని పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మొట్టమొదటిసారిగా చేయడం జరిగిందనీ, సర్జరీలో పాల్గొన్న వైద్యులు డాక్టర్ శశికాంత్, ఆర్థోస్కోపిక్ సర్జన్, డాక్టర్ వినయ్, డాక్టర్ భవాని లను ఎమ్మెల్యే అభినందించారు. రెండు సర్జరీలు చేసిన వైద్య బృందాలను మరియు ఆసుపత్రి సూపరింటెండెంట్ లను ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అభినందించారు. ఎన్నో రకాల క్లిష్టతరమైన ఆపరేషన్లు పెద్దపల్లి ప్రభుత్వాసుపత్రిలో విజయవంతంగా నిర్వహిస్తున్నందున పెద్దపల్లి జిల్లా ప్రజలందరూ పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలోని అన్ని సేవలను ఉపయోగించుకోవాలని ఎమ్మెల్యే విజయరమణ రావు తెలిపారు.



## అక్రమ కుల్చివేతల నిరసనగా అఖిలపక్ష జెఎసి మౌన ప్రదర్శన

ప్రజాపక్షం/పెద్దపల్లి : రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో అక్రమ కుల్చివేతలకు నిరసన గా శనివారం అఖిల పక్ష జే.ఏ.సి ఆధ్వర్యంలో మౌన ప్రదర్శన కార్యక్రమం చేపట్టారు. ప్రధాన చౌరస్త నుండి లక్ష్మీ నగర్ కళ్యాన్ నగర్ లో జే.ఏ.సి నాయకులు ప్లకార్డులతో మౌన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గం లో రాక్షస పాలన సాగుతుందని, గోదావరిఖని ప్రధాన చౌరస్తలో గత వారం రోజులుగా సిరిశెట్టి మల్లేష్ దంపతులకు నిరసన దీక్ష చేస్తుంటే పాలకులు గాని అధికారులు వారికి న్యాయం చేయకుండా ముద్దునిద్రలో ఉన్నారన్నారు.చిరు వ్యాపారుల దుకాణాలు కుల్చి వారి జీవితాలను కాంగ్రెస్ పాలకులు రోడ్డున పడేశారన్నారు. గత 7 రోజులుగా మల్లేష్ న్యాయం చేయాలని ఇక్కడి రాజకీయ కార్మిక కుల సంఘాలు అఖిల పక్ష జే.ఏ.సీ గా ఏర్పాడి ఆందోళన చేస్తుంటే స్థానిక మున్సిపల్ అధికారులు గాని ఎమ్మెల్యే గాని స్పందించకపోవడం ఎంటనీ ప్రశ్నించారు. ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ బాధ్యత తీసుకుని మల్లేష్ షాపు నిర్మాణం చేయుంచాలని డిమాండ్ చేశారు. బాధితునికి న్యాయం జరిగేంతా వరకు అఖిల పక్ష జే.ఏ.సి పోరాటం చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో అఖిల పక్ష జే.ఏ.సి మూల విజయ రెడ్డి ,కౌశిక, హరి గోపు, అయిలయ్య యాదవ్, పర్లపల్లి రవి, నారాయణ,దాసు మారుతి, గోపాల కృష్ణ ,ఆర్శనపల్లి శ్రీనివాస్, గుంపుల లక్ష్మి, గుర్రం లక్ష్మి, కనకలక్ష్మీ ,సూజాత ,తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్ వైపు చూస్తున్న రామగుండం ప్రజలు

ప్రజాపక్షం/పెద్దపల్లి: రామగుండం నియోజకవర్గ ప్రజలు బిఆర్ఎస్ వైపు చూస్తున్నారని, రామగుండంలో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ చేస్తున్న అరాచకపు పాలన చరమగీతం పాడేందుకు సన్నద్ధులై ఉన్నారని రాష్ట్రంలో కెసిఆర్ ముఖ్యమంత్రిగా చేసేందుకుఎదురుచూస్తున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి పేర్కొన్నారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో శనివారం జరిగిన కార్యక్రమంలో నూతన సంవత్సర క్యాలెండర్ ను హరీష్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజా సమస్యలపై బలంగా పోరాడుతున్న బిఆర్ఎస్ పార్టీ లోకి కార్పొరేషన్ ప్రెసిడెంట్ నీలం బిక్ష పతి తదితరులు వ్యాల్ల హరీష్ రెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ రామగుండంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ప్రజలను మానసికంగా వేధిస్తూ షాపులు ఇండ్లు కూల్చివేస్తూ అరాచక పాలన సాగి స్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో తగిన మూల్యం అధికారులు చెల్లించుకుంటారని, ఇప్పటికే రామగుండం ప్రజలు బిఆర్ఎస్ పార్టీ వైపు, రాష్ట్రంలో కేసీఆర్ ను ముఖ్యమంత్రిగా చూసేందుకు ఎదురుచూస్తున్నారని అన్నారు. కార్మికులు ఈ ప్రాంత అభివృద్ధి దృష్ట్యా భూమి పొరల్లోకి వెళ్ళు రక్తాన్ని చిందిస్తూ వెనుకాడకుండా దేశానికి వెలుగులు పంచుతున్నారని ఈ ప్రాంత అభివృద్ధికి ఇక్కడి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేసేందుకు బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ అధికార ప్రతినిధి జబీద్ పాషా, మాజీ కార్పొరేటర్లు ఎన్వి రమణారెడ్డి, బొబ్బిలి సతీష్, మెరుగు చంద్రమౌళి, మాజీ ఉప సర్పంచ్ నర్సింగ్, మహిళ ఉద్యమకారిణి పర్స స్వాతి, యువజన విభాగ అధికార ప్రతినిధి బూరుగు వంశీకృష్ణ, శ్రీనివాస్ రావు, బొడ్డుపల్లి రాజు, మోబిన్, కొండ సురేష్, పోయిల రవి, అనిల్, రాజు తదితరులు పాల్గొన్నారు.




## వైభవోపేతంగా అయ్యప్ప పడిపూజ మహోత్సవం

ప్రజాపక్షం/మల్లాపూర్: మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రీ వాసవీ కన్యక పరమేశ్వరి ఆలయంలో శనివారం నిర్వహించిన అయ్యప్ప పడిపూజ మహోత్సవం అత్యంత వైభవోపేతంగా జరిపించారు. ఈ మేరకు శనివారం వినోద్ గురు స్వామి కరములచే స్వామివార్లకు ప్రత్యేక పూజలు అభిషేక అర్చనలు జరిపించి పడి పూజ మహోత్సవాన్ని అట్టహాసంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం జరిపించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు సోమ అశ్విన్ కుమార్, కార్యదర్శి చింత శశిధర్, కోశాధికారి నూనె పెద్ద శ్రీనివాస్ ,మండల ఆర్యవైశ్య సంఘ సభ్యులు ,మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి మండల విశేష పూజ

ప్రజాపక్షం/ధర్మపురి : జగిత్యాల జిల్లా ధర్మపురి క్షేత్రంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో శనివారం మండల విశేష పూజ ఘనంగానిర్వహించారు. ఆలయ నిర్వాహకులు భీమనాతి మంగ అశోక్ దంపతులచే నిర్మించిన ఆలయంలో గురుస్వామి పెండ్యాల బాలకృష్ణ ఆధ్వర్యంలో రుత్వికులు,అర్చకులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. పుణ్యాహవచనం, గణపతి పూజ, సుబ్రమణ్య పూజ, అయ్యప్ప అభిషేకం, అష్టోత్తరనామ, కుంకుమ పూజలు, పుదనెట్టెంబడి పూజా, తీర్థ, ప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహిం చారు.అయ్యప్ప దీక్షాపరులు, భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాతలు భీమనాతి అశోక్‌మంగ దంపతులు, రుత్వికులు కష్టోజ్జల రాజేష్ శర్మ, జన్మంచి వంశీకృష్ణ అర్చకులు గుండి అశ్విన్ శర్మ, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వేముల రాజు, వొజ్జల లక్ష్మణ్ ,తదితరులు పాల్గొన్నారు.

## బస్టాండ్‌లో మూత్రశాలలను వినియోగంలోకి తీసుకురావాలి

ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం : జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం బస్టాండ్ లోని మూత్రశాలలను వినియోగంలోకి తీసుకురావాలని తెలంగాణ జన సమితి నాయకులు శనివారం మెట్పల్లి ఆర్టీసీ బస్ డిపో మేనేజర్ దేవరాజ్ ను ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ జన సమితి పార్టీ మండల అధ్యక్షుడు కంతి రమేష్ మాట్లాడుతూ బస్టాండ్ లోని మూత్రశాలలు శిథిలావస్థకు చేరి దుర్గంధం వెదజల్లడంతో ప్రయాణికులు మూత్రశాలలకు వెళ్లాలంటే నాన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో నల్లూరి సాగర్, వొద్దే సోమేష్, సిహెచ్ శంకర్, బద్ది రాములు, కనుక జగన్, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## అందరి సహకారంతోనే గ్రామాభివృద్ధి సాధ్యం

ప్రజాపక్షం/మల్లాపూర్ : గ్రామస్థాయిలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరి సహకారంతోనే గ్రామాభివృద్ధి సాధ్యమవుతుందని సర్పంచ్ దప్పుల పద్మా నరసయ్య అన్నారు. ఈమేరకు శనివారం గ్రామానికి వివిధ శాఖలలో పనిచేస్తున్న పంచాయతీ కార్యదర్శి జీవిఎం అంగన్వాడి ఏఎన్ఎం కారోబార్ ఆశా కార్యకర్తలు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ పుష్పలత నర్సయ్య, ఉప సర్పంచ్ గంగాధర్, తదితరులు ఉన్నారు.

## గామపంచాయతీ నిధుల వివరాలు అందించాలని వినతి

ప్రజాపక్షం/మల్లాపూర్ : మేజర్ గ్రామపంచాయతీ అయిన మల్లాపూర్ గ్రామంలో గత రెండు సంవత్సరాలుగా గ్రామపంచాయతీలో జరిగిన నిధుల లావాదేవీల వివరాలను అందించాలని కోరుతూ గ్రామానికి చెందిన సామాజికవేత్త ఏనుగు వెంకట్ రెడ్డి సమాచార హక్కు చట్టం ద్వారా సంబంధిత అధికారులకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలోపంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ కు దరఖాస్తు పత్రాన్ని అందజేశారు. గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న విద్యుత్ స్తంభాలు, అమర్చిన వీధిలైట్లు బ్యాంక్ ఖాతాల వివరాలను అందించాలని దరఖాస్తు పత్రంలో కోరినట్లు తెలిపారు.

# గ్రామ ప్రజల సహకారంతో మరింత అభివృద్ధి చేస్తా సర్పంచ్ : శైలజ అంజన్న



**ప్రజాపక్షం/సుల్తానాబాద్:** గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి ప్రస్తానని సుల్తానాబాద్ మండలంలోని కందునూరిపల్లి గ్రామ సర్పంచ్ చొప్పరి శైలజ అంజన్న అన్నారు. శనివారం సర్పంచ్ అధ్యక్షతన తొలి గ్రామసభ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని పలు సమస్యలపై చర్చించిన అనంతరం వాటిని పరిష్కరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. గ్రామ పాలకవర్గంతో కలిసి గ్రామంలోని వాడలల్లో తిరుగుతూ పలు సమస్యలను గుర్తించి వాటిని వెంటనే పరిష్కరించారు. గ్రామంలో సానిటేషన్ పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్టు అంతేకాకుండా విద్యుత్ దీపాల మరమ్మత్తులు, అంతర్గత రోడ్ల నిర్మాణం తదితర అంశాల వై పాల్గవర్గంతో చర్చించినట్లు సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామ ప్రజల సహకారంతో గ్రామాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి పరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రజిత, ఉప సర్పంచ్ మెండ మహేష్, వార్డు మెంబర్స్ సుస్మిత వెంకటేష్, బొల్లి జ్యోతి అంజన్న, భయ్యా ఓదెలు, మమత సంతోష్, రవీందర్, బోయిని విజయ వినోద్, ఆవుల సమ్మక్క కనకయ్యలతో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంతర్గాంలో.. వేలాడుతున్న విద్యుత్తు తీగ..



**ప్రజాపక్షం/అంతర్గాం:** పెద్దపల్లి జిల్లా టిటిఎస్ అంతర్గాం గ్రామంలోని చర్చి, మాజీ సర్పంచి చింతల ప్రసన్న ఇంటి ఎదుట చెట్టు విరిగి విద్యుత్తు లైనుపై పడింది. విరిగి పడిన చెట్టు కింద విద్యుత్తు తీగె వేలాడుతూ ఉంది. ఎల్.సి. లైనుకు సంబంధించిన ఈ విద్యుత్తు లైను ఎప్పుడూ తెగుతుందో అన్నట్టుగా ఉంది. విరిగిపడిన చెట్టు కొమ్మల కింది నుంచే విద్యుత్తు సరఫరా అవుతోంది. చెట్టు కూలి వేలాడుతున్న తీగె గురించి చాలా రోజులుగా అధికారులకు చెబుతున్న ఏవరూ పట్టించుకోవడంలేదని కాలనీవాసులు తెలిపారు. ఇప్పటికైన ఏలాంటి ప్రమాదం చోటు చేసుకోక ముందే వెంటనే చెట్ల కొమ్మలు తొలగించి విద్యుత్తు తీగెను సరిచేయాలని ఎన్పీడీసీఎల్ అధికారులను కాలనీవాసులు కోరుతున్నారు.

## రేపటి నుంచి ఎన్‌టిపిసిలో ఉల్లాస్ మేళా!





**ప్రజాపక్షం/గోదావరిఖని:** నూతన సంవత్సరం ప్రా రంభాన్ని పురస్కరించుకొని ఎన్‌టిపిసి పిటిఎస్‌లో ఉ ల్లాస్ మేళా 2025 కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ప్రతియేటా ఏడాది చివరన ఈ ఉత్సవాలను నిర్వహిస్తారు. ఈనెల 28, 29వ తేదీల్లో రెండు రోజులపా టు సాయంత్రం వేళల్లో జ్యోతినగర్, పిటిఎస్‌లోని మ హాత్మాగాంధీ స్టేడియంలో ఈ వేడుకలను నిర్వహించనున్నారు. ఈ మేళాలో ఆహార పదార్థాల ప్రదర్శన, ఉ త్సాహభరితమైన మ్యూజికల్ నైట్, ఆట పాటలు వ ంటి సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. లక్కీ డ్రా ద్వారా విజేతలకు ప్రత్యేక బహుమతులు అందజేయనున్నారు. ఈ మేళాకు ముఖ్య అతిథులుగా ఎన్‌టిపిసి రీజినల్ ఈ.డి. అరిందం సిన్హా, రామగుండంతెల ంగాణ ప్రాజెక్టుల ఈ.డి. చందన్ కుమార్ సమంత, వ సుధ మహిళా మండలి అధ్యక్షురాలు రూపాలి సిన్హాలు హాజరు కానున్నట్లు దీప్తి మహిళా సమితి రామగుండం ప్రాంత అధ్యక్షురాలు రాఖీ సమంత, ప్రధాన కార్యదర్శి శ్వేత కుల్దే, సీనియర్ సభ్యులు సరితరాయ్, అనుపమ ఆగర్వాల్, చైన దుత్తాలు తెలిపారు.

## నూతన సర్పంచ్‌లకు సన్మానం



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** జూలపల్లి మండలంలోని నూతన సర్పంచులను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. శనివారం రోజున జూలపల్లి మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో నూతనంగా గ్రామపంచాయతీ సర్పంచులుగా బాధ్యతలు స్వీకరించిన పాతకుల అనూష (జూలపల్లి), తొగరు శ్రీనివాస్, (పెద్దాపూర్) శనివారం రోజున మాజీ ఎమ్మెల్యే దాసరి క్యాంప్ ఆఫీస్ లోమర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులను మర్యాదపూర్వకంగా ఆహ్వానించి శాలువాలతో సన్మానించి వారికి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూబిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించిన గ్రామ ప్రజలకు, నాయకులకు, పార్టీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు నమ్మకం ఉంచి ప్రముఖ బాధ్యతలు అప్పగించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ, గ్రామాభివృద్ధి పట్ల నిబద్ధతతో పనిచేయాలని సర్పంచ్ మరియు పాలకవర్గాలకు సూచించారు. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవ చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ రఘువీర్ సింగ్ , పటాకుల అనిల్,అంకూస్, శ్రీనివాస్, BRS నాయకులు ఉన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థి ఎంపిక



**ప్రజాపక్షం/పాలకుర్తి :** మెదక్ జిల్లా మనోహరాబాద్‌లో ఈనెల 27,28,29వ తేదీల్లో జరిగే రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ సాఫ్ట్‌బాల్ పోటీలకు పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం ఘన్‌శ్యామ్‌దాస్‌నగర్‌లోని యూనివర్సల్ ఐఐటి, నీట్ ఫౌండేషన్ ఉన్నత పాఠశాల విద్యార్థి అల్లాడి ధనుష్ ఎంపికైనట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కల్వల సంతోష్ తెలిపారు. ఇటీవల గోదావరిఖనిలో పెద్దపల్లి జిల్లా సాఫ్ట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లాస్థాయి పోటీల్లో ధనుష్ ఉత్తమ ప్రతిభ కనబరచడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా శనివారం విద్యార్థి ధనుష్‌ను పాఠశాల కరస్పాండెంట్ మహమ్మద్ ఇస్మాయిల్, ప్రధానోపాధ్యాయుడు సయ్యద్ అఫ్జల్‌లు అభినందించారు.

## అయ్యప్ప ఆలయంలో పూజ

**ప్రజాపక్షం/రామగుండం:** రామగుండం పట్టణ శ్రీభక్తాంజనేయస్వామి దేవాలయంలోని శ్రీ అయ్యప్ప స్వామి ఉపాలయంలో మండల పూజా మహోత్సవం కార్యక్రమం శనివారం నిర్వహించారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కౌశిక హరి, లత దంపతులు, వోలాల సురేష్ దంపతులు, ఇతర దాతల సహకారంతో ఈ పూజలు చేపట్టారు. అయ్యప్పస్వామికి అభిషేకం, అన్నప్రసాద వితరణ, మండల పూజ మహోత్సవం, ప్రత్యేక పూజలు, భజన కార్యక్రమాలు చేపట్టినట్లు గురుస్వామి గోపగోని రాములుగౌడ్ తెలిపారు.

## మాజీ ఎమ్మెల్యేను బూతులు తిడితే సహించేది లేదు

మంథని డివిజన్ దళిత నాయకుడు

ఊట్ల శ్రీనివాస్



**ప్రజాపక్షం/ముత్తారం :** బూతులు తిట్టే వాళ్లకే పదవులు ఇచ్చి అభివృద్ధి చేసిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ని ఇష్టానుసారంగా తిట్టిపిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు పై మంథని డివిజన్ దళిత నాయకుడు ఊట్ల శ్రీనివాస్ మండిపడ్డారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని పోతారం గ్రామానికి చెందిన ఊట్ల శ్రీనివాస్ శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ఇచ్చిన 6 గ్యారంటీలు 420 హామీలు అమలు చేయలేక ప్రజల్లో నమ్మకాన్ని కోల్పోయి మతిభ్రమించి మనుషులను పెట్టి తిట్టిపిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.78 వ స్వతంత్ర భారతదేశంలో ప్రజాస్వామ్య బద్ధంగా గెలిచి 5 సంవత్సరాలు ఎమ్మెల్యేగా 5 సంవత్సరాలు జడ్పి చైర్మన్ గా పదవి బాధ్యతలు కొనసాగించిన పుట్ట మధుకర్ ని తిట్టిపించడం సరి కాదని అన్నారు. మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ 250 పేదింటి ఆడపడుచుల పెండ్లిలు, పేద పిల్లలు చదువుకునే గవర్నమెంట్ కాలేజీలలో మధ్యాహ్నం భోజనాలు, పుట్ట లింగమా చారిటబుల్ ట్రస్ట్ పైన ఎన్నో గొప్ప సేవా కార్యక్రమాలు చేసిన ఘనత పుట్ట మధుకు దక్కిందని అన్నారు.అలాంటి వ్యక్తిని ప్రజలలో నమ్మకాన్ని కోల్పోయిన శ్రీధర్ బాబు మనుషలను పెట్టి వాళ్లకు పదవులు ఇచ్చి తిట్టిపించడం శ్రీధర్ బాబుకు సరికాదని శ్రీనివాస్ తెలిపారు. ఇప్పటికైనా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుపై ఎవరైనా బూతు మాటలు మాట్లాడితే సహించేది లేదని ఇకనైనా ఆపాలని అన్నారు. ఇలాగే కొనసాగితే తమకు కూడా బూతులు వస్తాయని శ్రీనివాస్ అన్నారు.

## తెలంగాణ స్పోర్ట్స్ కరాటే డో అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా షిహాన్ రామస్వామి




**ప్రజాపక్షం/ముత్తారం :** తెలంగాణ స్పోర్ట్స్ కరాటే డో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశం ముఖ్య అతిథిగా టి.పి.సి.సి అధ్యక్షులు,స్టేట్ కరాటే ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణ స్పోర్ట్స్ కరాటే డో అసోసియేషన్ జనరల్ సెక్రటరీగా షిహాన్ మాల్యాల రామస్వామి, ట్రెజరర్‌గా మల్లికార్జున గౌడ్‌ను నియమిస్తూ మహేష్ కుమార్ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు.అలాగే జిల్లాల నుంచి హాజరైన జిల్లా అధ్యక్షులు, జిల్లా సెక్రటరీలు, రాష్ట్ర స్టైల్ చీఫ్‌లు, ఇండియా ఛీఫ్స్ మల్యాల రామస్వామిని, మల్లికార్జున ను ప్రత్యేకంగా అభినందించారు. అసోసియేషన్ అభివృద్ధి, క్రీడాకారుల ప్రోత్సాహం, కరాటే క్రీడను రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించడంపై పలు కీలక సూచనలు చేశారు.

## గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దుతాం సర్పంచ్ కృష్ణవేణి



**ప్రజాపక్షం/ముత్తారం :** గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామని సర్పంచ్ ఇండ్ల కృష్ణవేణి సదానందం అన్నారు. పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని సితంపల్లి గ్రామ నూతన సర్పంచిగా గెలుపొందిన నాటి నుండి గ్రామ అభివృద్ధి పైనే దృష్టి సారిస్తూ రోజు ఒక వార్డులో చెత్తచెదారం, డ్రైనేజీ కుడికతీత పనులు తాను చేస్తూ చేపిస్తూ గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దే పనిలో పడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసీతంపల్లి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతామని సర్పంచ్ ఇండ్ల కృష్ణవేణి సదానందం అన్నారు. ఒక సమిష్టి కృషి,ప్రజల భాగస్వామ్యం అవసరమని, ముఖ్యంగా పారిశుధ్యం, మౌలిక సదుపాయాలు, ఐక్యత వంటి అంశాలపై దృష్టి సారించడం ద్వారా గ్రామాన్ని ఆదర్శంగా మార్చుకోవచ్చు అని అన్నారు. గ్రామ అభివృద్ధికి గ్రామ ప్రజలందరూ కూడా ఐక్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు.

## హరిహర క్షేత్రంలో గణపతి హోమం



**ప్రజాపక్షం/గోదావరిఖని :** ఎన్‌టిపిసి పిటిఎస్‌లోని వైకుంఠపురం హరిహర క్షేత్రంలో శ్రీఅయ్యప్పస్వామి మండల పూజ కార్యక్రమంలో భాగంగా బ్రహ్మశ్రీ రాంపల్లి వామనశర్మ ఆధ్వర్యంలో శనివారం గణపతి హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. శబరిమలై ఆలయంలో మాదిరిగా అయ్యప్పస్వామికి గణపతి హోమం, కుమారస్వామికి పంచామృతాలతో అభిషేకాది పూజలు, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించినట్లు అఖిల భారత అయ్యప్ప ధర్మ ప్రచారసభ సభ్యుడు జనగామ తిరుపతి తెలిపారు. సాయంత్రం స్వామి వారి ఆభరణాలతో గిరి ప్రదక్షిణ, దీపారాధన , మహా పడిపూజ కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. దేవాలయ కమిటి సభ్యులు పి.సంపత్‌రావు, నడిపెల్లి రామ్‌మోహన్‌రావు, నడిపెల్లి ప్రవీణ్‌రావు, శ్రీధర్ స్వామి, కృష్ణస్వామి, నారాయణ స్వామి, భక్తులు, అయ్యప్ప దీక్షాపరులు పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక దృఢత్వం

**బిజెపి గర్మిళ్ల జోన్ అధ్యక్షులు అమీరిశెట్టి రాజుకుమార్**



**ప్రజాపక్షం / మంచిర్యాల :** యువతీ యువకులు శారీరక దృఢత్వం కలిగి ఉండడానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని బిజెపి గర్మిళ్ల జోన్ అధ్యక్షులు అమీరిశెట్టి రాజుకుమార్ అన్నారు. అటల్ బిహారీ వాజ్పేయి జయంతిని పురస్కరించుకొని రఘునాథ్ వెరబెల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అటల్ బిహారీ వాజ్పేయి మెమోరియల్ క్రికెట్ టోర్నమెంట్ సెకండ్ లీగ్ ను ఆయన టాస్ వేసి ప్రారంభించారు. మంచిర్యాల పట్టణంలోని కాలేజీ గ్రౌండ్ లో ఈ క్రీడా పోటీలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రఘునాథ్ వెరబెల్లి తన ఫౌండేషన్ ద్వారా గత ఎనిమిదేళ్లుగా క్రీడలను ప్రోత్సహిస్తున్నారని తెలిపారు. రఘునాథ్ కేవలం క్రీడలే కాకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు బ్యాగులు, నోటు పుస్తకాలు అందించి తోడ్పాటు అందించారని పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత విద్య అభ్యసించాలనే ఉద్దేశంతో కొన్ని పాఠశాలల్లో ల్యాప్టాప్లు అందించారని గుర్తు చేశారు. పోటీ పరీక్షలకు, పోలీసు ఉద్యోగాలకు సన్నద్ధమవుతున్న యువతకు శిక్షణ ఇప్పించి వారికి కావాల్సిన మెటీరియల్ అందించారని తెలిపారు. కరోనా సమయంలో బాధితులకు ఇంటి వద్దకే వెళ్లి ఉచితంగా మెడికల్ కిట్లు, వైద్య సలహాలు అందించిన సేవా గుణం కలిగిన వ్యక్తి రఘునాథ్ అని కొనియాడారు. వరదల సమయంలో మంచిర్యాల ప్రాంతం మునిగిపోతే బాధితులకు నిత్యావసర సరుకులు, ఇళ్ల నిర్మాణానికి సహాయం అందించి పేదల పక్షపాతిగా నిలిచారన్నారు. క్రీడల్లో రాణించి ఉన్నత అవకాశాలు అందిపుచ్చుకోవాలని సూచించారు.బిజెపి నాయకులు జయరాంరావు, స్వామి రెడ్డి, రమణారావు, రాకేష్ రెయిన్వా, రెడ్డి మల్ల అశోక్, చిరంజీవి, రాజబాబు, కుమారస్వామి, సాయి కృష్ణ పాల్గొన్నారు.

## విద్యతోనే సమాజాభివృద్ధి



**ప్రజాపక్షం/కుంటాల :** విద్యతోనే సమాజాభివృద్ధి జరుగుతుందని ప్రజా ట్రస్ట్ చైర్మన్ బోస్లే మోహన్ రావు పటేల్ అన్నారు.శనివారం మండలంలోని ప్రజా ట్రస్ట్ ఆధ్వర్యంలో లింబా (కె),ఓల,కల్లూరు,కుంటాల గ్రామాలలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు పదో తరగతి విద్యార్థినులకు స్టడీమెటీరియల్ ను అందజేశారు.అయన మాట్లాడుతూ..విద్యార్థులు కష్టపడి చదివి,మంచి మార్కులతో పాస్ అయి,ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని తెలిపారు.ఎంఈఓ వాటోలి ముత్యం,సర్పంచ్లు జక్కుల గజేంధర్,కట్ట రవి,బిజెపి మాజీ మండల అధ్యక్షుడు గుద్దేటి నర్సయ్య,తాటి శివ,లక్ష్మణ్ పటేల్,సదాశివ్,ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## బోసి గ్రామానికి నిధులు మంజూరు



**ప్రజాపక్షం/తానూర్ :** మండలంలోని బోసి గ్రామానికి మొత్తం 22 లక్షల నిధులు మంజూరైనట్లు మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి శుక్రవారం తెలిపారు.స్కూల్ పహారి గోడ నిర్మాణానికి 10 లక్షలు,అంగన్వాడీ భవన నిర్మాణానికి 12లక్షలు,మంజూరైన నిధులు ప్రోసిడింగ్ పత్రాలను అయన నివాసంలో బోసి గ్రామస్తులకు అయన అందజేశారు.నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు,మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి కు బోసి గ్రామస్తులు మాజీ జడ్పీటీసీ ఉత్తం బాలేరావ్, ప్రసాద్, నాగప్ప,నాగేష్,శంకర్,శ్రీనివాస్, బుచ్చన్న, రాజన్న,హనుమన్లు,వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కాంట్రాక్ట్ కార్మికుల రక్షణకు ఐఎన్టియుసి కృషి

**ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్**



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికుల హక్కుల సాధనతో పాటు వారి రక్షణ కోసం ఐఎన్టియుసి నిరంతరం కృషి చేస్తుందని ఐఎన్టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ స్పష్టం చేశారు. శ్రీరాంపూర్ లో శనివారం జరిగిన సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ లేబర్ యూనియన్ (ఐఎన్టియుసి) ఏరియా కాంట్రాక్ట్ సెక్యూరిటీ గార్డ్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి, ఏరియా ఇంచార్జ్ భీమ్ రవి అధ్యక్షతన ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జనక్ ప్రసాద్ నూతన కమిటీని ప్రకటించి వారికి నియామక పత్రాలు అందజేశారు. నూతన కమిటీ అధ్యక్షులుగా సిరిపురం రాజేష్, ఉపాధ్యక్షులుగా ఆడెపు అశోక్, ఓదెలు, ప్రధాన కార్యదర్శిగా ఆవుల రమేష్, సంయుక్త కార్యదర్శులుగా రాజేష్, భాస్కర్, సహాయ కార్యదర్శులుగా రవి, రజనికుమార్ ఎన్నికయ్యారు. ప్రధాన ప్రచార కార్యదర్శిగా రాందేని శ్రీనివాస్, ప్రచార కార్యదర్శులుగా నరేష్, అశోక్, తిరుపతి, సురేష్ సందీప్, మాదే అశోక్, కోటేష్, కోశాధికారిగా పున్నం కుమారస్వామి లను నియమించారు. నూతనంగా ఎన్నికైన నాయకత్వాన్ని కేంద్ర, బ్రాంచ్ నాయకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సీనియర్ ఉపాధ్యక్షులు జెట్టి శంకర్రావు, కలవేణ శ్యామ్, గరిగే స్వామి, తిరుపతి రాజు, చిన్నయ్య జీవన్, జోయల్, జగన్ స్వామి పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల సమ్మెకు బిఆర్ఎస్ మద్దతు

**సిర్పూర్ నియోజకవర్గ కన్వీనర్ ఎల్. శ్యామ్ రావు**



**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** మున్సిపల్ కార్మికుల పెండింగ్ జీతాలు, ఇఎస్ఐ, పిఎఫ్ సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని బిఆర్ఎస్ నాయకులు హెచ్చరించారు. కాగజ్ నగర్ మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికులు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపట్టిన నిరవధిక సమ్మెకు బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆదేశాల మేరకు సిర్పూర్ నియోజకవర్గ కన్వీనర్ ఎల్. శ్యామ్ రావు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సమ్మె శిబిరాన్ని సందర్శించి ఆయన మాట్లాడుతూ గత ఐదు నెలలుగా జీతాలు అందక కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు సంబంధించిన ఈఎస్ఐ, పిఎఫ్ కట్టింపులు సక్రమంగా చెల్లించకపోవడంతో వారి భవిష్యత్తుపై ఆందోళన నెలకొందన్నారు. మున్సిపల్ కార్మికులు పట్టణ శుభ్రతకు మూలస్తంభాలని, వారి హక్కులను కాలరాస్తే బిఆర్ఎస్ పార్టీ సహించదని స్పష్టం చేశారు. పెండింగ్ లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని, కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, మహిళా నాయకురాలు, పెద్ద సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## రక్షణతో నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలి


**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** సింగరేణి సంస్థ 202526 ఆర్థిక సంవత్సర నిర్దేశిత లక్ష్యం 15 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని తప్పనిసరిగా అధిగమించాలని, ఈ క్రమంలో బాధ్యతతో రక్షణ సూత్రాలను పాటించాలని డైరెక్టర్ ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్ కె. వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ తో కలిసి ఇందారం ఉపరితల గనిని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ రక్షణతో నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాల సాధనకు ప్రణాళికలు వేసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. ఉపరితల గనులకు కావలసిన యంత్రాలను, సామాగ్రిని సమకూర్చుకోవాలని పేర్కొన్నారు. 202526 ఆర్థిక సంవత్సర మూడు నెలల కాలంలో నిర్దేశిత లక్ష్యాలు సాధించడానికి కావలసిన అన్ని ఏర్పాట్లు చేసుకొని ముందుకు వెళ్లాలని, తప్పనిసరిగా లక్ష్య సాధనకు ప్రతి ఒక్క ఉద్యోగి, అధికారి కృషి చేయాలని సూచించారు.కాంట్రాక్ట్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి మృతి



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ మండలంలోని ఒడ్డేపల్లి గ్రామ శివారులో నిజాంసాగర్ ఎల్లారెడ్డి గ్రామ శివారులో కంకర మిషన్ సమీపంలో శుక్రవారం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు నిజాంసాగర్ ఎస్సై శివకుమార్ తెలిపారు. విషయం తెలుసుకున్న ఎస్సై శివకుమార్ మృతదేహాన్ని ఘటనా స్థలానికి వెళ్ళి పరిశీలించి వివరాలు సేకరించారు. ఏదైనా గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో మృతిచెంది ఉంటాడని పోలీసులు అనుమానం వ్యక్తపరిచారు. మృతుడు నీలిరంగు షర్టు, బ్రౌన్ కలర్ రడాయర్ ధరించి ఉన్నాడని, చేతిపై సూర్యుని బొమ్మ టాటూ వేసి ఉందని, శవ పంచనామా నిర్వహించి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బాన్సువాడ ఏరియా దవాఖానకు తరలించినట్లు ఎస్సై తెలిపారు. మృతదేహాన్ని గుర్తించిన వారు నిజాంసాగర్ పోలీస్టేషన్లో సంప్రదించాలని సూచించారు.

## మంత్రి అనుచరుల దిగజారుడు చర్యలు




**ప్రజాపక్షం / చెన్నూరు :** పత్రికా వార్తా కథనాలను తప్పుబడుతూ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అనుచరులు సామాజిక మాధ్యమాల్లో చేస్తున్న వికృత చేష్టలు స్థానికంగా విమర్శలకు దారితీస్తున్నాయి. చెన్నూరులో ఇంటిగ్రేడెడ్ మార్కెట్ నిధుల అవకతవకలపై 'ప్రజాపక్షం' దినపత్రికలో వస్తున్న కథనాలకు సమాధానం చెప్పలేక మంత్రి వర్గీయులు నకిలీ వీడియోలతో అసత్య ప్రచారాలకు పాల్పడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 7 కోట్ల 20 లక్షల నిధులతో చేపట్టిన మార్కెట్ పనులను ఇటీవలే మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రారంభించారు. అయితే శిలాఫలకంపై నిర్మాణ వ్యయాన్ని 9 కోట్ల 55 లక్షలకు పెంచడంపై ప్రతిపక్ష నేతలు, పత్రికలు ప్రశ్నించాయి. వీటిని జీర్ణించుకోలేక నిర్మాణంతో సంబంధం లేని మున్సిపల్ కమిషనర్ మురళీ కృష్ణపై ఒత్తిడి తెచ్చి నిధులు దుర్వినియోగం కాలేదని ప్రకటన ఇప్పించడం హాస్యాస్పదంగా మారింది. పార్లమెంట్ ఎన్నికల సమయంలో బిఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ పై చేసినట్లే ఇప్పుడు పత్రికపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని జర్నలిస్ట్ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేశాయి. ప్రశ్నించే గొంతులను నొక్కేసే కుట్రను మానుకోవాలని, లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని జర్నలిస్ట్ సంఘాల నాయకులు హెచ్చరించారు.

## సర్పంచ్‌ల సన్మాన కార్యక్రమం వాయిదా



**ప్రజాపక్షం/బైంసా :** మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి కూతురు సులోచన అనారోగ్యం బారిన పడి మృతి చెందడం తో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ సంతాపన్ని వ్యక్తం చేశారు.చిన్న వయస్సులో మృతి చెందడం బాధాకరం అని ఆ కుటుంబానికి దేవుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు..రేపు అనసూయ పవార్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎస్.ఎస్.జిన్నింగ్ ఇండస్ట్రీలో నిర్వహించే సర్పంచ్, ఉప సర్పంచ్ ,వార్డ్ మెంబర్‌ల సన్మాన వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

## మండల సర్పంచ్ సంఘం అధ్యక్షుడిగా మాధవరావు పటేల్



**ప్రజాపక్షం/తానూర్ :** తానూర్ మండలంలో నూతనంగా ఎన్నుకున్న గ్రామపంచాయతీ సర్పంచులు శనివారం బైంసాలోని ఒక ఫంక్షన్ హాల్లో నిర్వహించిన సమావేశంలో పాల్గొని తానూర్ మండల సర్పంచుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షులుగా జాధవ్ సుగంధ మాధవరావు పటేల్,ఉపాధ్యక్షుడిగా జాధవ్ ధన్ సింగ్,సెక్రటరీగా మంగల్కర్ తానాబాయి,జనరల్ సెక్రటరీగా ఈరేష్,ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు జాధవ్ సుగంధ మాధవరావు పటేల్ మాట్లాడుతూ..తనపై నమ్మకం ఉంచి ఎన్నుకున్నందుకు మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డు సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలలో విజిబుల్ పోలీసింగ్ నిర్వహించాలి

## జిల్లా ఎస్‌పి అఖిల్ మహాజన్ ఐపీఎస్

**ప్రజాపక్షం/నేరడిగొండ :** మండల పరిధిలోని రోడ్డుకు ఇరువైపులా ఉన్న దాబాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ అన్నారు. శనివారం వార్షిక తనిఖీలలో భాగంగా జిల్లా ఎస్పీ నేరడిగొండ పోలీస్ స్టేషన్ను పరిశీలించడం జరిగింది. ఆయనకు మొదటగా సిబ్బంది చే ఏర్పాటు చేసిన గౌరవ వందనాన్ని స్వీకరించి,సిబ్బంది పరేడ్ ను పరిశీలించారు.అనంతరం సిబ్బంది తో మాట్లాడుతూ పరేడ్ నిర్వహణ శారీరక దృఢత్వాన్ని,మానసిక స్థైర్యాన్ని అందిస్తుందని అన్నారు.సిబ్బంది విధులలో క్రమశిక్షణతో, సమయపాలనతో,నీతి నిజాయితీగా వ్యవహరిస్తూ ప్రజలకు నిస్వార్థమైన సేవలను అందించాలని సూచించారు.మండల పరిధిలో గంజాయి, గుడుంబా ,మట్కా,మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రజలను దూరంగా ఉంచాలని అన్నారు.జాతీయ రహదారిపై అక్రమంగా పశువుల రవాణా ను అరికట్టి రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు హాట్స్పాట్,బ్లాక్స్ స్పాట్స్ వద్ద అవసరమైన చర్యలు చేపట్టాలని,రోడ్ సేఫ్టీ క్లబ్ ద్వారా ఎక్కువగా ప్రమాదాలు జరిగే స్థలాలను గుర్తించి, సూచిక బోర్డులను,రంబుల్స్ ట్రిప్స్,స్పీడ్ బ్రేకర్లను ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణ చేపట్టాలని తెలిపారు.ముఖ్యంగా రోడ్డు ప్రమాదాలకు గురి అవుతున్న ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ పై అవగాహన కల్పించాలని,డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ ఉండాలని తెలిపారు.సాయంత్రం సమయాలలో ఓపెన్ డ్రింకింగ్ జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు.పోలీస్ స్టేషన్లో ఉన్నటువంటి ఖైదీల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు.గ్రామాలను సందర్శిస్తూ విపిఓ విధానాన్ని అమలు చేయాలని ఎలాంటి సమాచరమైన నేరుగా పోలీసులకు అందే విధంగా సమాచార వ్యవస్థను పటిష్టం చేసుకోవాలన్నారు.పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదు దారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ ఫిర్యాదులను వీలైనంత త్వరగా పరిష్కరిస్తూ బాధితులకు న్యాయం చేసేలా వ్యవహరించాలి.పోలీస్ స్టేషన్లో నమోదైన కేసుల వివరాలను తెలుసుకొని ఎప్పటికప్పుడు నవీకరిస్తూ ఎలాంటి పెండెన్సీ లేకుండా ఉండాలన్నారు.కోర్టుల నందు చార్జిషీటు దాఖలు చేసి కేసుల దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు సత్వర న్యాయం జరిగేలా వ్యవహరించాలి అని అన్నారు.పోలీస్ స్టేషన్లో ఉన్న రికార్డులను పరిశీలిస్తూ 5యస్ విధానాన్ని అమలు చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో ఉన్న వాహనాలను పరిశీలించి వాటి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో నేరడిగొండ ఎస్సైలు సయ్యద్ ఇమ్రాన్ ఖాన్,లీలా కృష్ణ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## యూత్ కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలి

### కార్తీక్ యాదవ్

**ప్రజాపక్షం/బోధన్:** యూత్ కాంగ్రెస్ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కార్తీక్ యాదవ్ పిలుపునిచ్చారు. బోధన్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ విస్తృత స్థాయి సమీక్షా సమావేశం శనివారం ఎడపల్లి మండల కేంద్రంలో నిర్వహించారు. నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కార్తీక్ యాదవ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సందర్భంగా కార్తీక్ యాదవ్ మాట్లాడారు. యూత్ కాంగ్రెస్ కమిటీల నిర్మాణానికి త్వరలోనే పూర్తి చేస్తామని, క్షేత్ర స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యమని కార్తీక్ యాదవ్ పేర్కొన్నారు. యువత రాజకీయాల్లో ఎదగడానికి యూత్ కాంగ్రెస్ ఒక అద్భుతమైన వేదిక అని, ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో యువజన విభాగం క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు. ఇటీవల సర్పంచులుగా ఎన్నికైన కార్తీక్ యాదవ్, రాజు గౌడ్‌లను జిల్లా ప్రధాన కార్యదర్శి సంజయ్, మండల అధ్యక్షులు రంజిత్ ఔదారీలు ఘనంగా సన్మానించారు. ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన యువ నాయకులు ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని ఆకాంక్షించారు. జైతాపూర్ సర్పంచి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజు గౌడ్, సంజయ్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు నవీన్, జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కన్వీనర్ అబ్బోల్ల శ్రీకాంత్, ఎడపల్లి, రెంజల్, నవీపేట్ మండలాల అధ్యక్షులు రంజిత్ ఔదారీ, గైని కిరణ్, ప్రవీణ్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ గోనేవర్ లక్ష్మణ్ కుమార్, శివ పాల్గొన్నారు.

## ప్రత్యేక శిబిరం విద్యార్థులకు ఆరోగ్య సూత్రాలు

### స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ విశ్వేశ్వర్

**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** దిలావర్‌పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల జాతీయ సేవా పథకం యూనిట్ ఆధ్వర్యంలో మాడేగాం గ్రామంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శీతాకాల శిబిరం ఆరో రోజుకు చేరుకుంది.శనివారం జరిగిన కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ విశ్వేశ్వర్ ముఖ్య అతిథిగా హాజరై ''సంపూర్ణ ఆరోగ్యం'' అనే అంశం పై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువులో రాణించాలంటే శారీరకంగా,మానసిక దృఢత్వం ఎంతో అవసరమని పేర్కొన్నారు.విద్యార్థులకు ఆయన సూచించిన ముఖ్యమైన అంశాలు ఉదయం అల్పాహారం తప్పనిసరిగా తీసుకోవాలి, భోజనంలో ఆకుకూరలు,కూరగాయలు,పప్పు ధాన్యాలు ఉండేలా చూసుకోవాలి.జంక్ ఫుడ్,శీతల పానీయాలకు దూరంగా ఉండాలి.ప్రతిరోజు కనీసం 30 నిమిషాల పాటు వ్యాయామం,యోగా లేదా వాకింగ్ చేయాలి.సాయంత్రం వేళల్లో ఆటలు ఆడటం వల్ల శరీరం దృఢంగా మారుతుంది.రోజుకు 7 నుండి 8 గంటల నిద్ర అవసరం.పడుకోవడానికి గంట ముందే మొబైల్ ఫోన్లు,టీవీలకు దూరంగా ఉండాలి.పరీక్షల సమయంలో భయపడకుండా,ప్రణాళికాబద్ధంగా చదువుకుంటే ఒత్తిడి తగ్గుతుంది.ఏకాగ్రత పెరుగడానికి ప్రతిరోజు 10 నిమిషాల పాటు ధ్యానం చేయాలి .చదువుతో పాటు సంగీతం,సినిమాలు వంటి ఇష్టమైన వ్యాపకాలకు కూడా కొంత సమయం కేటాయించాలి.



## ప్రజలు ఇచ్చిన అవకాశంతో గ్రామాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తాం

### సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్

**ప్రజాపక్షం/ముధోల్ :** సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు తమను గెలిపించినందుకు వారి నమ్మకం వమ్ము చేయకుండా అహర్నిశలు గ్రామాభివృద్ధి కోసం కృషి చేస్తామని మండలంలోని అష్టా గ్రామ సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ స్పష్టం చేశారు.శనివారం గ్రామంలో పర్యటిస్తూ సమస్యలను ఆరా తీశారు.రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని నీటి ఇబ్బందులు తలెత్తకుండా పంచాయతీ రాజ్ ఏఈఈ హరిచందన తో కలిసి గ్రామ పంచాయతీ సిబ్బంది సహకారంతో లీకేజీలను గుర్తించి మళ్ళీ నీరు వ్యర్థం కాకుండా చూస్తూ గ్రామంలో అవసరమైన కొన్ని చోట్ల వాళ్ళు ఏర్పాటు చేయడం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎవరితో బేధాలు లేకుండా అందరూ తమ వారుగా భావిస్తూ అన్ని విధాలుగా గ్రామాన్ని అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకెళ్తామని పేర్కొన్నారు.ప్రజలే తమ దేవుళ్ళని రానున్న రోజుల్లో కూడా తాము ఎవరిని కించపరచబోమని తెలిపారు.ప్రజల భాగస్వామ్యంతో తాము తమ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని వెల్లడించారు.ఏ సమస్య ఉన్న ప్రజలు తమను సంప్రదించవచ్చిని 24 గంటల పాటు ప్రజలు అందుబాటులో ఉంటామని హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు ఉప సర్పంచ్ సూర్గుల సావిత్ర,కోటయ్య,శ్రీనివాస్,జ్యోతి దయాకర్,పంచాయతీ కార్యదర్శి గంగాధర్,స్థానికులు లస్మారెడ్డి,కనకపూరం అనిల్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# జాన్కంపేట్‌లో తాగునీటి ఎద్దడి లేకుండా చూస్తాం

### ఉప సర్పంచి అగ్గు కృష్ణ

**ప్రజాపక్షం/ఎడపల్లి:** గ్రామంలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ ఉప సర్పంచి అగ్గు కృష్ణ తెలిపారు. శనివారం ఆయన స్థానిక పంచాయతీ కార్యదర్శి సందీప్, మూడవ వార్డు సభ్యురాలు కోడేల లక్ష్మి లతో కలిసి గ్రామంలోని పలు వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో నిరుపయోగంగా ఉన్న బోరు బావులను పరిశీలించి, వాటిని తిరిగి వినియోగంలోకి తీసుకవచ్చేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. పనికిరాని బోరుబావుల నుంచి పాత మోటార్లను తొలగించి, అవసరమైన మరమ్మత్తులు చేయించి నీటి సరఫరాను మెరుగుపరుస్తామని హామీ ఇచ్చారు. అనంతరం గ్రామ శివారులో ఉన్న మొక్కల పెంపకం నర్సరీని వారు సందర్శించారు. నర్సరీలో మొక్కల పెంపకం సజావుగా సాగాలని, సంరక్షణ చర్యల్లో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని సిబ్బందికి సూచించారు. గ్రామాన్ని పచ్చదనంతో నింపేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధికి సర్పంచ్‌లు ముందుడాలి

### కాంగ్రెస్ పార్టీ సర్పంచ్‌ల ఆత్మీయ సమ్మేళనం
### మంత్రి జూపల్లి కృష్ణరావు,ఎమ్మెల్యే బొజ్జు పటేల్



ఖానాపూర్ పట్టణ కేంద్రంలోని జెకె ఫంక్షన్ హాల్‌లో నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నుండి గెలుపొందిన సర్పంచ్,ఉపసర్పంచ్,వార్డ్ మెంబర్స్ లతో ఆత్మీయ సమ్మేళన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.నియోజకవర్గంలో గల సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డ్ మెంబర్లలు గ్రామాలను బలోపేతం చేయాలని,గ్రామాల్లో పార్టీ బలంగా ఉంటేనే,రాబోయేవు ఎన్నికల్లో పార్టీ బలోపేతం అవుతుందని,గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉన్న ఇంటింటికి వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని,నియోజకవర్గంలో అత్యధికంగా సర్పంచ్ లు గెలిచింది కాంగ్రెస్ పార్టీ అని,గత ప్రభుత్వంలో చేసిన అప్పుల రేవంత్ సర్కార్ కడుతుందని.అయినా ప్రభుత్వం పై నిందలు వేయడం ప్రతిపక్షాలకి అలవాటుగా మారిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వేణుగోపాల్ చారి,గ్రంథాలయ చైర్మన్ అంజుమన్,ఎంబడి రాజేశ్వర్,నియోజకవర్గంలోని వివిధ మండల అధ్యక్షులు,మాజీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వెంకటేశ్వర స్వామి పల్లకి



**ప్రజాపక్షం/నిర్మల్ కలెక్టరేట్ :** నిర్మల్ పట్టణంలోని అతి పురాతనమైన దేవరకోట శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం రోజు వెంకటేశ్వర స్వామి పల్లకి సేవను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.వెంకటేశ్వర స్వామి పల్లకి సేవలో భక్తుల పాటలు, నృత్యాలతో ఆలయ పరిసరాలు మారుమోగాయి,ఆలయ ప్రాంగణం గోవిందా గోవిందా అనే నామస్మరనతో భక్తులు తన్మయత్వం పొందారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నవీన్ కుమార్ ,రామకన్నన్ ఆధ్వర్యంలో తిరుప్పావై 12వ పాశురాలు భక్తులకు వివరించారు.అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఆలయ కమిటీ చైర్మన్ ఆమెడ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రత్యేకంగా ఈ రోజు హనుమాన్ చాలీసా పారాయణం ప్రారంభించడం జరిగిందని,ప్రతి శనివారం హనుమాన్ పారాయణం నిర్వహించడం జరుగుతుందని,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని సూచించారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా వైభవంగా జరుగుతున్న వేడుకల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు నిర్వహిస్తున్నామని అన్నారు.ధర్మకర్తలు,భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా హెల్త్ ఎగ్జిబిషన్ కార్యక్రమం

**ప్రజాపక్షం/బైంసా :** బైంసా పట్టణంలోని గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాలలో హెల్త్ ఎగ్జిబిషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యార్థులు అసంక్రమిత వ్యాధులైన బీపీ,షుగర్,గుండె పోటు,క్యాన్సర్,రోడ్డు ప్రమాదాలు,పోషక ఆహారం,దీర్ఘకాలిక వ్యాధులకు యోగ చికిత్స,వంటి వాటి పట్ల అవగాహన కల్పించారు.అలాగే యోగ ,ఔషధ,మొక్కల ఉపయోగాలు,చేతి,శుభ్రత,సిపిఆర్ వంటి అంశాలపై వివరించారు.ముఖ్య అతిథిగా బైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే ఆనంద్ రావు పటేల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యంపై కల్పిస్తున్న అవగాహన ఎంతగానో ఆకట్టుకుందని తెలిపారు.పెరిగిపోతున్న గుండెపోటు మరణాలపై విద్యార్థులు సిపిఆర్ అవగాహన కల్పించడం అభినందనీయమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో గురుకుల ఒకేషనల్ జూనియర్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ముష్కం రామకృష్ణ గౌడ్,బైంసా మార్కెట్ కమిటీ డైరెక్టర్లు భూమన్న,భగవాన్ పటేల్,కళాశాల ప్రిన్సిపల్ సాయినాథ్ అధ్యాపకులు రావుల హరిత,మధు,పూజ,వివిధ ప్రవేట్ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# కమ్యూనిస్టు ఉద్యమ సదస్సుకు తరలిన పార్టీ శ్రేణులు

**ప్రజాపక్షం/ఎడపల్లిః** పదేళ్ల కమ్యూనిస్టు ఉద్యమం గుణపాఠాలు, కర్తవ్యాలు అనే అంశంపై హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం నిర్వహించిన సదస్సుకు బోధన్ డివిజన్ నుంచి సిపిఐఎంఎల్ మాస్‌లైన్ (ప్రజాపంథా) నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా బయలుదేరి వెళ్లారు. ఈ సదస్సులో పాల్గొనేందుకు డివిజన్ పరిధిలోని ఎడపల్లి, రెంజల్, నవీపేట్ మండలాల నుంచి పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. శనివారం ఉదయం ఆయా మండల కేంద్రాల నుంచి ప్రైవేట్ వాహనాలు, బస్సుల్లో బయలుదేరారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. దేశంలో మతోన్మాద, కార్పొరేట్ అనుకూల విధానాలకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు శక్తులు ఏకం కావాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పోరాటంలో



ప్రజా పంథా పార్టీ ఎల్లప్పుడు ముందుంటుందని, ఈ సదస్సు ద్వారా పార్టీ కార్యకర్తలకు కొత్త ఉత్తేజం లభిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎడపల్లి, రెంజల్, నవీపేట్ మండలాలకు చెందిన ప్రజా సంఘాల నాయకులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ బెంచీలు అందజేత



**ప్రజాపక్షం/రామగుండం :** శ్రీరామపాద క్షేత్రమైన రామునిగుండాల కొండపై వెలిసిన శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం, కొండ కింద శ్రీమహా గణపతి ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం రామగుండం లయన్స్ క్లబ్ వారు నాలుగు సిమెంటు బెంచిలను అందజేసినట్లు ఆలయ అభివృద్ధి కమిటి ప్రధాన కార్యదర్శి మేడి తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రతినిధులు ఎల్లప్ప, సారయ్య, రాజేంద్రకుమార్, మల్లిఖార్జున్, రాజేందర్, రామస్వామి, ముత్తార్, గంగాధర్, తిలక్ చక్రవర్తి, శ్రీధర్‌లను ఆలయ కమిటి ప్రతినిధులు వీరుకొండ రవీందర్, కట్కూరి నరేష్, ప్రసాద్, మహేందర్‌రెడ్డిలు అభినందించారు.

## పాఠశాలను సందర్శించిన సర్పంచ్

**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని సీతంపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలను సర్పంచ్ ఇండ్ల కృష్ణవేణి సదానందం సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి, పాఠశాల పరిస్థితులను, విద్యార్థుల సంఖ్య, ఉపాధ్యాయుల సంఖ్య, పాఠశాలలోని కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. విద్యార్థులందరూ మంచి చదువులు చదివి ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులకు సర్పంచ్‌చదువులపైనా మెలకువలు చెప్పారు. వారి వెంట వార్డు సభ్యులు ఉన్నారు.



# రెండు కార్డుల విధానాన్ని రద్దు చేయాలి

### కలెక్టరేట్ ఎదుట టియుడబ్ల్యుజె నిరసన

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** రెండు కార్డుల విధానాన్ని రద్దు చేయాలని 252 జిఓను సవరించాలని రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూపతి కోరారు. శనివారం టియుడబ్ల్యుజె హెచ్ 143 యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్‌లో ఎఓ ప్రశాంత్‌కు జర్నలిస్ట్ సమస్యలతో కూడిన మెమోరాండం అందించారు. శాంతియుత పద్ధతిలో నిరసన తెలిపారు. కొత్త జిఓ పేరుతో జర్నలిస్టుల అక్రిడేషన్లను కోత పెట్టడాన్ని టియుడబ్ల్యుజె హెచ్ 143 రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు భూపతి తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర ప్రభుత్వం రెండుకరకాలుగా జర్నలిస్టులను విడదీసి నూతన అక్రిడేషన్ పాలసీ తీసుకోవటం సరికాదన్నారు. సబ్ ఎడిటర్లకు వర్కింగ్ జర్నలిస్టులకు అన్యాయం జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రతినిధులు రజనీకాంత్, బాలకుమార్, సతీష్, ఆనంద్‌పాల్, అంజి, సతీష్, సందీప్ పాల్గొన్నారు.



## ప్రజలకు ఇచ్చిన హామీలను సొంత ఖర్చులతో నెరవేరుస్తున్న సర్పంచ్

**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** ఎన్నికల హామీలు భాగంగా గ్రామ సర్పంచిగా విజయం సాధించిన అనంతరం తాను చేసే పనులను హామీ ఇచ్చిన సర్పంచ్ ఉప్పు లక్ష్మి ఒక్కొక్కటిగా తన సొంత ఖర్చులతో పూర్తి చేస్తున్నారు. సుల్తానాబాద్ మండలంలోని మంచరామి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసి ప్రజల దగ్గరికి వెళ్లే సమయంలో ఎస్సీ కాలనీకి సంబంధించిన రైతుల పంట పొలాలకు పోయేటువంటి తుమ్మలమెట్ట కాలువ పగలడం వల్ల నీరు పోలేని పరిస్థితి ఉన్నదని, మరమ్మత్తు చేయాలని ప్రజలు కోరారు. ఏ సంగీ వరి పొలం నాటే సమయంలో రావడంతో రైతులకు ఇబ్బంది కలగద్దని ముఖ్య ఉద్దేశంతో తన సొంత ఖర్చులతో కాల్వకు మరమ్మత్తులు చేయించి పంట పొలాలకు సమృద్ధిగా నీరు అందేందుకు కృషి చేశారు. ఇచ్చిన హామీని వెంటనే నెరవేర్చిన సర్పంచుకు రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## రేపటి నుంచి ఎన్‌టిపిసిలో ఉల్లాస్ మేళా!

**ప్రజాపక్షం/గోదావరిఖని:** నూతన సంవత్సరం ప్రా రంభాన్ని పురస్కరించుకొని ఎన్‌టిపిసి పిటిఎస్‌లో ఉ ల్లాస్ మేళా 2025 కార్యక్రమాన్ని నిర్వహించనున్నా రు. ప్రతి యేటా ఏడాది చివరన ఈ ఉత్సవాలను నిర్వహిస్తారు. ఈనెల 28, 29వ తేదీల్లో రెండు రోజులపా టు సాయంత్రం వేళల్లో జ్యోతినగర్, పిటిఎస్‌లోని మ హాత్మా గాంధీ స్టేడియంలో ఈ వేడుకలను నిర్వహించనున్నారు. ఈ మేళాలో ఆహార పదార్థాల ప్రదర్శన, ఉ త్సాహభరితమైన మ్యూజికల్ నైట్, ఆట పాటలు వ ంటి సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. లక్కీ డ్రా ద్వారా విజేతలకు ప్రత్యేక బహుమతులు అందజేయనున్నారు. ఈ మేళాకు ముఖ్య అతిథులుగా ఎన్‌టిపిసి రీజినల్ ఈ.డి. అరిందం సిన్హా, రామగుండంతెల ంగాణ ప్రాజెక్టుల ఈ.డి. చందన్ కుమార్ సమంత, వ సుధ మహిళా మండలి అధ్యక్షురాలు రూపాలి సిన్హాలు హాజరు కానున్నట్లు దీప్తి మహిళా సమితి రామగుండం ప్రాంత అధ్యక్షురాలు రాఖీ సమంత, ప్రధాన కార్యదర్శి శ్వేత కుల్దే, సీనియర్ సభ్యులు సరితరాయ్, అనుపమ ఆగర్వాల్, చైన దుత్తాలు తెలిపారు.

# నూతన సర్పంచ్‌లకు సన్మానం

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** జూలపల్లి మండలంలోని నూతన సర్పంచులను సన్మానించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. శనివారం రోజున జూలపల్లి మండల కేంద్రానికి చెందిన బిఆర్‌ఎస్ పార్టీ మద్దతుతో నూతనంగా గ్రామపంచాయతీ సర్పంచులుగా బాధ్యతలు స్వీకరించిన పాఠకుల అనూష (జూలపల్లి), తొగరు శ్రీనివాస్, (పెద్దాపూర్) శనివారం రోజున మాజీ ఎమ్మెల్యే దాసరి క్యాంప్ ఆఫీస్‌లోమర్యాదపూర్వకంగా కలిశారు.వారికి హార్ధిక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూబిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించిన గ్రామ ప్రజలకు, నాయకులకు, పార్టీ కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు నమ్మకం ఉంచి ప్రముఖ బాధ్యతలు అప్పగించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటూ, గ్రామాభివృద్ధి పట్ల నిబద్ధతతో పనిచేయాలని సర్పంచ్ మరియు పాలకవర్గాలకు సూచించారు.



## అయ్యప్ప స్వాముల మహా పడిపూజ అన్నదానం

**ప్రజాపక్షం/మోర్తాడ్ః** నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలో శనివారం అయ్యప్ప స్వాములు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే బ్రహ్మ శ్రీ కొడకండ్ల శ్రీరామశరణ్ శర్మ హిందూ ధర్మం ఛానెళ్ల ఆస్థాన పండితులు ప్రముఖ జ్యోతిష్యులు కరకర్మములచే మోర్తాడ్ జాతర గ్రౌండ్‌లో అయ్యప్ప స్వామి మహా పడి పూజ, అభిషేకం నిర్వహించారు. అనేక మంది భక్తులు పాల్గొన్నారు.

## నట్టల నివారణకు చర్యలు చేపట్టిన అధికారులు



**ప్రజాపక్షం/మోర్తాడ్ః** పశుసంవర్ధక శాఖ మోర్తాడ్ మండలంలో మేకలు, గొర్రెలలో నట్టల నివారణకు అధికారులు చర్యలు చేపట్టినట్లు మోర్తాడ్ మండల పశు సంవర్ధక శాఖ డాక్టర్ గౌతమ్ రాజు తెలిపారు. శనివారం మోర్తాడ్ మండలంలోని సుంకేట్ గ్రామంలో 350 మేకలు, 1850గొర్రెలలో ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. గ్రామంలో నట్టల నివారణ మందుల పంపిణీ గ్రామ సర్పంచి మాక్లూర్ వనజ, ఉప సర్పంచి ఆకుల రాజేశ్వర్ ప్రారంభించారు. జీవాల పెంపకందారులు నక్క లింబాద్రి, జీల మల్లేష్, నూకల చిన్నయ్య, నక్క అశోక్, ఆసరి సాయన్న, పశు సంవర్ధక శాఖ సిబ్బంది తేసీమ్, ప్రభాకర్, ప్రభాస్ పాల్గొన్నారు.

## ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ



**ప్రజాపక్షం/భీమ్‌గల్ :** మేకలు, గొర్రెలు, కలిగిన రైతులు వాటికి ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత నట్టల నివారణ మందులను తాగించి మేకలు, గొర్రెల్లో నట్టలను నివారించాలని జిల్లా పశు సంవర్ధకశాఖ డీవీఏ హెచ్ఓ గంగాధరయ్య మండల పశు వైద్యాధికారిని రాజ్యలక్ష్మి, బట్టాపూర్, తొర్తి గ్రామాల సర్పంచ్‌లు ప్రవీన్‌యాదవ్, భూమేశ్వర్, ఉపసర్పంచ్ దయానంద్, సుమన్ పాల్గొని మాట్లాడారు. జీవాలకు ఉచితంగా నట్టల నివారణ మందులు వేసే అవి ఆరోగ్యంగా ఉంటాయని, మేకలు, గొర్రెలు కలిగిన రైతులకు మంచి లాభం కలుగుతుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.బీమానాయక్, హుస్సేన్, గణేష్, గోరేమియా, శ్రీకాంత్, ఆశన్న, మహేందర్ యాదవ్, బాబులాల్, నరేందర్, మధుకర్ పాల్గొన్నారు.

## సర్పంచ్‌ను సన్మానించిన ఉపాధ్యాయులు



**ప్రజాపక్షం/భీమ్‌గల్ రూరల్ :** భీమ్‌గల్ మండలంలోని బడాభీమ్‌గల్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ రాచకొండ విష్ణువర్ధని, ఉపసర్పంచ్ శంకర్‌గౌడ్‌ను గ్రామ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నీలరాణి ఉపాధ్యాయులు కలిసి శనివారం సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్, ఉపసర్పంచ్‌లు మాట్లాడుతూ పాఠశాలలోని మౌలిక వసతులు నా దృష్టికి తీసుకవస్తే పరిష్కరిస్తానని ఉపాధ్యాయులకు హామీనిచ్చారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నీలరాణి, ఉపాధ్యాయులు కాశీరాం, శంకర్, ప్రభాకర్, బాలకిషన్, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్‌లో మెరుగైన ఫలితాలు సాధించాలి

అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి



**ప్రజాపక్షం/ములుగు:** జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలో మెరుగైన ఫలితాలు సాధించాలని, ప్రతి ఒక్క విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా పనిచేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో ప్రభుత్వ ఇంటర్మీడియట్ కళాశాలలో ప్రిన్సిపల్, సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ఆయా కళాశాల వారిగా గత ఏడాది, ఈ ఏడాది ఇప్పటి వరకు జరిగిన పరీక్షల ఫలితాలపై సమీక్ష నిర్వహించి ఎదురైన సమస్యల గురించి ప్రిన్సిపాల్‌లతో ఆరా తీశారు. ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థులు అన్ని సబ్జెక్టులపైన ఎక్కువ ఏకాగ్రత పెట్టాలని కఠిన సబ్జెక్టు పైన ఎక్కువ ఏకాగ్రత పెట్టాలని కఠిన సబ్జెక్టు మీద ఎక్కువ ఫోకస్ పెట్టి చదివించాలన్నారు. జనవరి, ఫిబ్రవరి నెలలో బోర్డు పరీక్షల వరకు 50 రోజుల యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని పిల్లలకు ప్రత్యేక తరగతులు పెట్టాలని ప్రతి ఒక్కరు ఉత్తీర్ణత కావాలని ఆదేశించారు. ప్రతి విద్యార్థిలను ప్రోత్సహించి చదువులో మంచి ఉత్తీర్ణత సాధిస్తే వచ్చే ఏడాది ఎక్కువ మొత్తంలో కళాశాలలో అడ్మిషన్లు వస్తాయని అది దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు పనిచేయాలని ఆదేశించారు. ప్రిన్సిపాల్, అధ్యాపకులు విధులు సక్రమంగా నిర్వహించాలని, విద్యార్థులకు మంచి చదువు క్రమశిక్షణ నేర్పించి వారు ఉన్నత శిఖరాలకు చేరుకునేలా తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ శాఖ అధికారి డి చంద్రకళ, ఆయా కళాశాలలో ప్రిన్సిపాల్స్, తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర పశు ఆరోగ్య సంరక్షణకు నట్టల నివారణ కార్యక్రమం



**ప్రజాపక్షం/జనగామ :** పాడిపంటలతోపాటు పశు సంపద కూడా ముఖ్యమని, గొర్రెలు, మేకల పెంపకందారుల వారి జీవాలకు తప్పనిసరిగా నట్టల నివారణ మందు తాగించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో గొర్రెలు, మేకలు మొత్తం 625160 ఉన్నాయని ఇప్పటి వకు 70 క్యాంపులను నిర్వహించి ఇప్పటి వరకు 1543 రైతులకు చెందిన 198504 గొర్రెలు, మేకలకు ఉచిత నట్టల నివారణ మందుని పంపిణీ చేశామన్నారు. జీవాలు ఆరోగ్యంగా ఉండేందుకు నట్టల మందు ఉపయోగపడుతుందని, జీర్ణక్రియ మెరుగుపరుస్తుందని తెలిపారు. జీవాలకు వ్యాధి సోకిన తర్వాత కాకుండా ముందే పశువైద్యాధికారుల సలహాలు, సూచనలు పాటించి నివారణ చర్యలు తీసుకోవాలన్నారు.

## పడమటి కేశ్వాపూర్‌లో తీరనున్న నీటి కష్టాలు

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని పడమటి కేశ్వాపూర్ గ్రామంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేరుస్తూ గ్రామంలో నీటి ఎద్దడిని నివారించేందుకు నూతన సర్పంచ్ ఎర్రోళ్ల విజయ సోములు తీసుకున్న చొరవతో పడమటి కేశ్వాపూర్ గ్రామంలో నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించింది. వివరాల్లోకి వెళ్తే గత ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామస్థులకు ఇచ్చిన హామీ మేరకు శనివారం గ్రామంలో మూడు కొత్త బోర్లు వేయించడం జరిగింది. ఇందులో రెండు బోర్లు విజయవంతంగా పడడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజల సమస్యలే తన సమస్యలుగా పదవిలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన మాట తప్పకుండా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న సర్పంచ్ పనితీరుపై సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు చల్ల శ్రీనివాస్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు తిరుపతిరెడ్డి, ఉప సర్పంచ్ నరేందర్, వార్డు మెంబర్లు, నాయకులు గోపాల్, మహాదేవ్, వేణు, రమేష్, హరీష్, ఐలయ్య, వెంకటేష్, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## నడవండి, ఆరోగ్యాన్ని పరిరక్షించుకోండి

త్రివర్ణ పార్క్ అభివృద్ధి కమిటీ చైర్మన్ బి అజయ్ సారధి రెడ్డి



**ప్రజాపక్షం/మహబూబాబాద్:** మహబూబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు ఇందిరా గ్రౌండ్‌లో గల త్రివర్ణ పార్క్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ ఎస్ వి ఎల్ ఫంక్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజయ్ కుమార్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన త్రివర్ణ పార్క్ అభివృద్ధి కమిటీ చైర్మన్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ ప్రతిరోజు నడవడం ద్వారా ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవచ్చని అన్నారు. వ్యాయామం ద్వారా మానసిక ఉల్లాసం ఉత్సాహం ఉంటుందని సమాజంలో రోజురోజుకు పెరుగుతున్న ఆరోగ్య సమస్యలను పరిరక్షించుకోవాలంటే ప్రతిరోజు నడవాలి అని వాకింగ్ ద్వారా వివిధ రకాల అనారోగ్య సమస్యలు రాకుండా మనిషి స్వేచ్ఛగా జీవించేలా ఆరోగ్యం సహకరిస్తుందన్నారు. కావున ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గతంలో త్రివర్ణ పార్క్ కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు తమ స్వార్థానికి కబ్జా చేయాలని చూస్తే దాన్ని పరిరక్షించి త్రివర్ణ పార్కుగా నామకరణం చేసి 50 లక్షలు వెచ్చించి అభివృద్ధి చేశామని అజయ్‌సారథిరెడ్డి తెలిపారు. భవిష్యత్తులో త్రివర్ణ పార్క్ అభివృద్ధికి తన వంతు కృషి ఎప్పుడు ఉంటుందని సభ్యులందరూ సమాజ సేవకు తమ వంతు కృషి చేయాలని ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి పార్కు అభివృద్ధి మరియు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ముందుకు వెళతానని ఆయన తెలిపారు ఈ సందర్భంగా పార్కు కబ్జా కాకుండా 50లక్షలు వెచ్చించి అభివృద్ధి చేసి కాపాడిన బి అజయ్ సారధిరెడ్డిని వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అనంతరం ఇటీవల అవార్డు అందుకున్న నాళ్ళ ప్రకాష్ ని సన్మానించారు అలాగే సీనియర్ వాకర్స్ అందరినీ సన్మానించారు. ఈ కార్యక్రమానికి విజయ్ కుమార్ అధ్యక్షత వహించగా ఈ కార్యక్రమంలో రఫీ, నాళ్ళ ప్రకాష్, మాజీ ఎంపీటీసీ ముత్యం వెంకన్న, కొలగాని వెంకన్న ,సుభాష్ గౌడ్, జానీ, లింగారెడ్డి,సత్య నారాయణ, సాధిక్, గసికంటే వెంకన్న, ప్రభాకర్, చారీ, బషీర్, విజయ్, సునీల్, అశోక్, బెజ్జం రమేష్, సూరయ్య, నర్సింహ రావు, రాములు, నర్సయ్య, పెరుగు కుమార్, వాకర్స్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల పట్టా భూమిలో అక్రమ కట్టడాలు ఆపాలి

డోలు దెబ్బ రాష్ట్ర నాయకుడు ఈసం యాదయ్య



**ప్రజాపక్షం/మంగపేట:** మండలంలో గంపోని గూడెంలో గ్రోమోర్ సెంటర్ వద్దా ట్రైబల్ కోర్ట్ ఎల్టీఆర్ నోటీసులు ఇచ్చిన పట్టించుకోకుండా గిరిజనులను బెదిరిస్తూ భయపెడుతూ దౌర్జన్యంగా గిరిజనుల పట్టా భూమిలో అక్రమ కట్టడాలు కడుతున్న మహమ్మద్ హుస్సేన్ పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అక్రమ కట్టడాలను నిలుపుదల చేయాలని మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర నాయకులు ఈసం యాదయ్య డిమాండ్ చేశారు. మండలం లోని పద్మార్ రెవెన్యూ గ్రామంలో ఆదివాసి గిరిజన తెగకు చెందిన ముక్తి పాపయ్య తండ్రి పొట్టి పేరు మీద ఉన్న సర్వేనెంబర్ 95,96 లో 2.30 గుంటల పట్టా భూమిలో మహమ్మద్ హుస్సేన్ అనే గిరిజనేతరులు అక్రమంగా ఆక్రమించుకొని గిరిజన చట్టాలు 1/59, 1/70, పెసా ఎల్టిఆర్ చట్టాలకు విరుద్ధంగా వ్యతిరేకంగా గిరిజనుల పట్టా భూములను ఆక్రమించుకొని అక్రమంగా కడుతున్న ఇంటి నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని మన్యసీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఇట్టి గిరిజనేతరులు చేపడుతున్న భవన నిర్మాణం స్థలాన్ని పరిశీలించి గిరిజనులదే పట్టా భూమి అని డాక్యుమెంట్ తో సహా మొత్తం చూడడం జరిగింది. పూర్తిగా గిరిజనుల పట్టా భూమి అన్ని నిర్ధారించడం జరిగింది. ఇది ఎట్టి పరిస్థితుల్లో గిరిజనులకే చెందాల్సిన భూమి ట్రైబల్ కోర్ట్ ఎల్టీఆర్ నోటీసు ఉన్నప్పటికీ గిరిజనుల చట్టాలకు విరుద్ధంగా అక్రమంగా నిన్న స్లాబ్ పోయడం జరిగింది. ఇట్టి గిరిజనేతరుల అక్రమ కట్టడాన్ని నిలుపుదల చేయాలని ఆదివాసి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నాం. అదే విధంగా గిరిజనుల పట్టా భూమి గిరిజనులకు ఇప్పించాలని జిల్లా కలెక్టర్ ఐటిడిఏ పిఓ మండల తహాహసిల్దార్ ను కోరిన మన్య సీమ పరిరక్షణ సమితి డోలు దెబ్బ కమిటీ తరుపున డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో మన్యసీమ మండల అధ్యక్షుడు తాటి నాగరాజు, తోలేం నరసింహారావు, గొప్ప చంద్రకాంత్, అన్నెబోయిన సమ్మయ్య, తోలేం సుధాకర్, చాదా హరి, చీమల నాగభూషణం, జోగా బాబు, మన్య సీమ, జిల్లా మహిళా నాయకులు ఇరుప అరుణ తోలేం సౌమ్య ముక్తి రవి రాములు లక్ష్మి పాపారావు పాల్గొన్నారు.

## నేడు ప్రారంభానికి ముస్తాబైన సిపిఐ 100 ఏండ్ల పైలాన్







**ప్రజాపక్షం/భూపాలపల్లి :** నేడు జిల్లా కేంద్రంలో సిపిఐ 100 సంవత్సరాల ఆవిర్భావ వేడుకల సందర్భంగా స్థానిక బస్టాండ్ ఆవరణంలో నూతనంగా నిర్మించిన సిపిఐ శతవసంతాల పైలాన్ ఆవిష్కరణకు అన్ని హంగులతో సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. ఈ పైలాన్ సిపిఐ జిల్లా సమితి ఆధ్వర్యంలో సిపిఐ 100 సంవత్సరాల సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనం నేని సాంబ శివరావు ఆవిష్కరించనున్నారు. ఈ పైలాన్ నిర్మాణ వేడుకలను సిపిఐ జిల్లా కార్యదర్శి రాజ్ కుమార్, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ మోటపలుకుల రమేష్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి గురిచేపల్లి సుధాకర్ రెడ్డి, ఎఐటియుసి వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రవీణ్ కుమార్ పైలాన్ ఏర్పట్ల పనులను పరిశీలించారు.

## రాష్ట్రకథ శివిర్‌కు ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని అనుజ్ఞ

**ప్రజాపక్షం/మహదేవపూర్:** మండలకేంద్రంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థిని మనుజ్ఞ గుజరాత్‌లోని రాజ్‌కోట్ లో శ్రీ వేదిక్ మిషన్ ట్రస్ట్ ప్రన్లా ఆధ్వర్యంలో జరిగే రాష్ట్రకథ శివిర్‌కు ఎంపికైనట్లు పాఠశాల ఉపాధ్యాయుడు మద్క మధు తెలిపారు..ఈ సందర్భంగా ఈ నెల 27 నుండి 4 వరకు రాజ్‌కోట్‌లో జరిగే వివిధ కార్యక్రమాల్లో శిక్షణ పొందుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థిని వసంత మనుజ్ఞ ఎంపికవ్వడం పట్ల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.తనను ఎంపిక చేసిన తెలంగాణ విద్యాశాఖకు,భూపాలపల్లి జిల్లా విద్యాధికారి రాజేందర్,సైన్స్ అధికారి బి స్వామి,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి,ఉపాధ్యాయ బృందానికి విద్యార్థిని వసంత అనుజ్ఞ తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## వేంకటేశ్వర స్వామికి బంగారు కవచాల సమర్పణ



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంజూరు నగర్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు తమ భక్తిని చాటుకున్నారు. స్వామివారి ఉత్సవ మూర్తులకు భక్తులు భవానంద రెడ్డి జ్యోతి దంపతులు బంగారు కవచాలను విరాళంగా ఆలయ ధర్మకర్తలు గండ్ర జ్యోతి వెంకట రమణా రెడ్డికి అందచేశారు. స్వామివారి సేవలో భాగంగా ఈ విరాళం అందజేసిన దాతలను ఆలయ కమిటీ వారు అభినందించారు. స్వామివారి సేవలో భక్తులు భాగస్వాములు కావడం సంతోషకరమని, దాతల కుటుంబానికి స్వామివారి ఆశీస్సులు మెండుగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ గౌడ్, ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు మరియు స్థానిక భక్తులు పాల్గొన్నారు.

## టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర సదస్సు, కమిటీ సమావేశాలు

**ప్రజాపక్షం/జనగామ :** ఈ నెల 28, 29వ తేదీలలో నిర్వహించే టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర సదస్సు, కమిటి సమావేశాలు నిర్వహించడం జరుగుతుందని సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి చంద్రశేఖర్ రావు, ప్రధాన కార్యదర్శి ఎం వెంకటేష్ ఒక ప్రకటనలో తెలిపారు.